తెలుగు దినపత్రిక https://aksharagalam.com

# అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

పేజీలు: 8 వెల: 3 సంపుటి:3 సంచిక: 135

బుధవారం అక్టోబర్ 15, 2025

॥ ఎడిటర్: దయాకర్ రెడ్డి ॥

## సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం

**సంపన్నులను కలవర పెడుతున్న ధరలు**

**లక్షా 30 వేలు దాటేసిన బంగారు తులం ధర**

హైదరాబాద్,అక్టోబర్ 14 (అక్షరగళం): సామాన్యులను దూరం చేసుకుంటున్న బంగారం సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. దేశీయ మార్కెట్‌లో బంగారం ధర చుక్కలు తాకుతోంది. అంతర్జాతీయ పరిణామాలు, పండగల సీజన్ కలిసొచ్చి పసిడి దూసుకెళ్తోంది. హైదరాబాద్‌లో రూ.1.30 లక్షలు దాటి పరుగులు పెడుతోంది.మంగళవారం ఒక్కరోజే తులం రేటు దాదాపు రూ.3,000 ఎగబాకింది.




ఫలితంగా తులం బంగారం రూ.1.30 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మిగతా.. 2లో



## డూప్లికేట్, నకిలీ ఓట్లను వెంటనే డిలీట్ చేయాలి

- అభ్యర్థి ఇంటిలోనే కుటుంబ సభ్యునికి మూడు దొంగ ఓట్లు ఉన్నప్పుడు కూడా రాహుల్ స్పందించరా?
- మైనర్ బాల బాలికలకు కూడా ఓటర్ ఐడీలను కాంగ్రెస్ అభ్యర్థి పంచారు
- ఓట్లన్నిటిని ఎన్నికల షెడ్యూల్ కింద రాయించారు
- రాహుల్ లేవనెత్తిన ఓట్ చోరీ అంశంతో పోల్చితే ఇది తక్కువ ఏమీ కాదు
- కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో వ్యవహరిస్తున్న తీరుపై ప్రెజెంటేషన్ ఇచ్చిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 14 (అక్షరగళం): ఎన్ని రకాల కుట్రలు, కుతంత్రాలు చేసినా గెలిచేది మాత్రం భారత రాష్ట్ర సమితినే. ఈ




ఉప ఎన్ని కలసందర్భంగా 23 వేల ఓట్లు పెరిగాయని చెప్తున్నారు. వీటితోపాటు 12000 ఓట్లు డిలీట్ అయ్యాయని చెబుతున్నారు. అసాధారణంగా ఏ విధంగా ఓట్లు పెరిగాయి అన్నది అనేక అనుమానాలకు దారితీస్తుంది.

ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపికైన వ్యక్తి, ఎన్నికల కమిషన్ డ్యూటీని తన చేతుల్లోకి తీసుకొని అక్రమంగా ఓటు ఐడీలను పంచారు. మైనర్ బాల బాలికలకు కూడా ఓటర్ ఐడీలను కాంగ్రెస్ అభ్యర్థి పంచారు. అసలు ఓటర్ జాబితా పంపిణీకి సంబంధించిన అంశంలో రాష్ట్ర ముఖ్యమంత్రికి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి ఏం సంబంధం? ఆయన ఫోటోలు పెట్టుకుని మరీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతా.. 2లో

## గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు

- సీఎం రేవంత్ చేతుల మీదుగా శిల్పకళా వేదికలో అందచేత
- ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్,అక్టోబరు14(అక్షరగళం): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్-2 అభ్యర్థులకు ఈనెల 18 తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు వెల్లడించారు. 18 తేదీ సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న ఈ కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నతాధికారులతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంగళవారం సి.ఎస్. సమీక్షా



సమావేశం నిర్వహించారు. గ్రూప్-2 ద్వారా ఎంపికైన 783 మంది అభ్యర్థులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందిస్తారని తెలిపారు. వీరిలో దాదాపు 16 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారని. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులందరినీ ఆహ్వానిస్తున్నట్లు సి.ఎస్ తెలిపారు. ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అభ్యర్థితో పాటు వారి కుటుంబ సభ్యులను సాయంత్రం 4 గంటల లోపు శిల్పకళా వేదికలో అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

ఈ నియామకాల్లో అత్యధికంగా, సాధారణ పరిపాలన, రెవిన్యూ, వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ, పంచాయతీరాజ్ మిగతా.. 2లో



## 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

**కాంగ్రెస్ పార్టీ బిసిలకు అండగా జివో ఇచ్చింది**

**హైకోర్టు జీవోను కొట్టేయడం బాధాకరం**

**సుప్రీంలో గట్టిగా వాదనలు వినిపంచేందుకు సిద్ధం**

**అభిషేక్ మను సంఘ్వితో చర్చించామన్న పిసిసి చీఫ్**

న్యూఢిల్లీ,అక్టోబర్14(అక్షరగళం): తెలంగాణ ప్రభుత్వం ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ తీసుకొచ్చిందని.. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన జీవో చారిత్రాత్మకమని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల మిగతా.. 2లో

## అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

- తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు
- ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావుకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,అక్టోబరు14(అక్షరగళం): తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. సిట్ అధికారులు అడిగిన సమాచారం ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు ఇవ్వాల్సిందేనని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో క్లౌడ్, యాపిల్ క్లౌడ్ సమా



చారం ఇవ్వాల్సిందేనని స్పష్టం చేసింది. యూజర్, పాస్‌వర్డ్‌ల సమాచారం ఇవ్వాలని జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఆదేశించింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో సమాచారం తీసుకోవాలని సిట్‌కు సూచించింది. సమాచారం చెరిపేందుకు యత్నించినట్లు తేలితే తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని కోర్టు పేర్కొంది. ఈ మేరకు ఈ కేసులో ప్రధాన నిందితుడు, మాజీ డీఎస్పీ ప్రభాకర్ రావు సిట్ అధికారులు కోరిన మిగతా.. 2లో

## రిజర్వేషన్లు బిసిల హక్కు

- ఎవరి దయాదాక్షిణ్యాలతో ఇచ్చేవి కావు
- కొన్ని పార్టీలవి రెండు నాల్కల ధోరణి
- తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం

హైదరాబాద్,అక్టోబర్14(అక్షరగళం): రిజర్వేషన్లు బీసీల హక్కు అని, ఎవరి దయా దాక్షిణ్యాల మీద ఇచ్చేవి కాదని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. జనాభా దామాషా పద్దతిలో వారికి రావాల్సిన హక్కు ఉందన్నారు. ఎంతోకాలంగా వారు రాజకీయంగా అవకాశాలు అందిపుచ్చుకోలేక పోతున్నారని అన్నారు. రిజర్వేషన్లు మాత్రమే ఈ సమస్యకు పరిష్కారం చూపగలవని అన్నారు.

మానత్వపు పునాదులపై కొత్త సమాజం ఏర్పాటు చేసేందుకే అవి ఉన్నట్లు మిగతా.. 2లో



## కదులుతున్న బస్సులో మంటలు

- ప్రయాణికుల్లో 15మంది సజీవ దహనం

జైసల్మేర్,అక్టోబర్14(అక్షరగళం): రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో మంగళవారం నాడు ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. తైయాట్ ప్రాంతంలోని మిలటరీ స్టేషన్ సమీపంలో కదులుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సులో మంటలు చెలరేగి 15 మంది సజీవదహనమయ్యారు. మరో 25 మంది గాయపడ్డారు. బస్సులోంచి దట్టమైన పొగలు రావడంతో డ్రైవరు వెంటనే బస్సులు నిలిపివేశారు. నేషనల్ హైవేపై



బస్సు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకోవడంతో కిలోమీటర్ల వరకూ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో సమీపంలోని అర్మీ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. అగ్నిమాపక శకటాలు రంగంలోకి దిగి చుట్టుపక్కలకు మంటలు విస్తరించకుండా వెంటనే అదుపులోనికి తెచ్చాయి.

## పూరన్ ఆత్మహత్యపై సత్వర దర్యాప్తు!

- ఉన్నతస్థాయిలో కూడా దళితులకు స్వేచ్ఛ కరవు
- పూరన్ కుటుంబ సభ్యులకు రాహుల్ పరామర్శ




చండీఘడ్,అక్టోబర్14(అక్షరగళం): హరియాణాలోని సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పూరన్ కుమార్ కుటుంబాన్ని కలిశారు. ఈ సందర్భంగా పూరన్‌కు నివాళులర్పించిన ఆయన.. బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు.

అనంతరం రాహుల్ విలేకరులతో మాట్లాడుతూ..ప్రభుత్వాధికారిపై ఇలాంటి వివక్ష చోటుచేసుకోవడం విషాదకరమన్నారు. ఈ కేసుకు సంబంధించి స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా విచారణ జరుపుతామని స్వయంగా హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ హామీ ఇచ్చారన్నారు. కానీ, రోజులు గడుస్తున్నా.. అది నెరవేరటం లేదని విమర్శించారు. తండ్రిని పోగొట్టుకున్న పూరన్‌కుమార్ ఇద్దరు పిల్లలు చాలా ఒత్తిడిలో ఉన్నారన్నారు. పూరన్ కుమార్ కెరీర్‌ను, ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే ఇతర అధికారులు సంవత్సరాలుగా వివక్ష కొనసాగించారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. ఇది కేవలం ఒక దళిత కుటుంబానికి సంబంధించినది కాదని, దేశంలోని కోట్లాది మంది దళితులకు సంబంధించినదని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఐపీఎస్ అధికారిపై జరిగిన వివక్ష దళితులుగా ఎంత విజయం సాధించినా.. అణచివేత తప్పదనే తప్పుడు సందేశం వారికి వెళ్లేలా చేస్తుందన్నారు. మిగతా.. 2లో

### హర్యానాలో మరో పోలీస్ అధికారి ఆత్మహత్య

**చనిపోయిన పూరన్ కారణమంటూ సూసైడ్ లేఖ**

చండీఘడ్,అక్టోబర్14(అక్షరగళం): హరియాణాలో ఇటీవల సీనియర్ ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ బలవన్మరణానికి పాల్పడటం తీవ్ర కలకలం సృష్టించిన సంగతి మరవక ముందే.. తాజాగా మిగతా.. 2లో



## జూబ్లీహిల్స్‌లో బిఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు

**మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరిక**

హైదరాబాద్,అక్టోబర్14(అక్షరగళం): జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో భారత రాష్ట్ర సమితి గూబ గుయ్యిమనేట్లు ఓటర్లు తీర్పు ఇవ్వబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ ఉప ఎన్నికలో ఆ పార్టీ చిరునామా గల్లంతవుతుందని జోస్యం చెప్పారు. పదేళ్లలో ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్‌లో ఏం అభివృద్ధి జరిగిందో చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని ఓడగొట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో సున్నా సీట్లు ఇచ్చారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పారు. జూబ్లీహిల్స్‌లో దొంగ ఓట్ల నమోదుకు భారత రాష్ట్ర సమితి, భాజపాలదే బాధ్యతని అన్నారు.



మాగంటి సునీతతో కన్నీరు పెట్టిస్తూ.. గులాబీ పార్టీ ఓట్లు దండుకోవాలని చూస్తోందని పొన్నం విమర్శించారు.

ఈ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ గట్టి బుద్ధి చెప్పబోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా ఆ పార్టీ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పరంగా ఏ మాత్రం ముందుకు సాగలేదని, ఇప్పుడు ప్రజలే ఆ విఫలతకు తీర్పు ఇవ్వబోతున్నారని అన్నారు. పదేళ్ల పాలనలో అభివృద్ధి పేరుతో ఒక్క రోడ్డు సరిచేయలేని బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు ఓట్ల కోసం నటన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే ఆ పార్టీకి గట్టి షాక్ ఇచ్చారని గుర్తుచేశారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలకూ ప్రజలు సరైన పాఠం చెప్పబోతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈసారి ఓటర్లు మోసపోవడం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు.



## మాగంటి సునీతకు బిఫామ్ అందించిన కెసిఆర్

హైదరాబాద్,అక్టోబరు14(అక్షరగళం): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాగంటి సునీతా గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరపున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు.

ఈ సందర్భంగా మాగంటి సునీతా గోపినాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరలు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది. ఈ సందర్భంగా కెసిఆర్ వారిని ఆశీర్వదించారు.

## రిజర్వేషన్ల ఆశలపై నీళ్లు చల్లారు

- హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చింది
- బంద్‌తో బిసిల ఆకాంక్షను వెల్లడిస్తాం
- బంద్ పోస్టర్ ఆవిష్కరణలో ఆర్. కృష్ణయ్య

హైదరాబాద్,అక్టోబరు14(అక్షరగళం): బీసీల వాదన వినకుండా తెలంగాణ హైకోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందని బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి కన్వీనర్ ఆర్.కృష్ణయ్య మిగతా.. 2లో



# సామాన్యులకు చుక్కలు చూపుతున్న బంగారం

(మొదటి పేజీ తరువాయి)

మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో తులం బంగారం ధర రూ.2,720 పెరిగి మునుపెన్నడూ లేనివిధంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,30,830కి ఎగబాకింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,21,150గా ఉంది. ఇక హైదరాబాద్‌లో కిలో వెండి ఒక్కరోజులోనే రూ.3వేలు పెరిగి రూ.1,86,200కి చేరింది. 2025లో బంగారం ధరలు రాకెట్ వేగంతో దూసుకెళ్తున్నాయి. ఈ ఏడాది ఇప్పటికే దాదాపు 50 శాతానికి పైగానే ధరలు పెరిగాయి. 2022తో పోలిస్తే మొత్తం పెరుగుదల 140 శాతానికి చేరుకుంది. ఈ నెల 18న ధనత్రయోదశి వస్తున్నది. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. అయితే మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా.. అప్పటికల్లా రేట్లు ఇంకా పెరిగిపోవచ్చన్న అంచనాలైతే ఉన్నాయి. ఇదే జరిగితే 24 క్యారెట్ గోల్డ్ 10 గ్రాములు రూ.1,50,000 దాటిపోవచ్చన్న అభిప్రాయాలైతే బలంగా వినిపిస్తున్నాయి. అటు వెండి ధర కూడా భారీగా పెరుగుతోంది. దాదాపు రూ.2 లక్షలకు చేరువైంది. హైదరాబాద్ మార్కెట్‌లో కిలో వెండి ధర రూ.1,85,763గా ఉంది. అంతర్జాతీయ విపణిలోనూ పసిడి ధర విపరీతంగా పెరుగుతోంది. ఔన్సు ధర 4,115 డాలర్లుగా ఉంది. ఔన్సు వెండి ధర 51 డాలర్లు దాటింది. అమెరికా షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, యూఎస్-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు వంటి పరిణామాలతో బంగారంలో పెట్టుబడులకు మదుపర్లు మొగ్గు చూపుతున్నారు. ఈక్రమంలోనే గోల్డ్ ఈటీఎఫ్‌లకు గిరాకీ విపరీతంగా ఉంటోంది. సెప్టెంబరులో గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్ల (గోల్డ్ ఈటీఎఫ్)లో నిధుల ప్రవాహం పెరిగింది. ఆగస్టులో వీటిలోకి రూ.2,190 కోట్ల పెట్టుబడులు రాగా, సెప్టెంబరులో ఈ మొత్తం నాలుగింతలై రూ.8,363 కోట్లకు చేరింది. మరోవైపు, ధనత్రయోదశితో పాటు రాబోయే పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో దేశీయ మార్కెట్‌లో పసిడికి మరింత డిమాండ్ ఉంటుందని బులియన్ వర్గాలు అంచనా వేశాయి. వచ్చే ఏడాది ఆరంభం నాటికి బంగారం ధర రూ.1.50 లక్షలకు చేరొచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

# హర్యానాలో మరో పోలీస్ అధికారి ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

మరో పోలీసు అధికారి తనను తాను తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది. పూరన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ అధికారి తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఏఎస్సై సందీప్‌కుమార్ రోహ్‌తక్ సైబర్ సెల్‌లో విధులు నిర్వహిస్తున్నారు. పూరన్ కుమార్‌పై ఉన్న ఓ అవినీతి కేసును ఆయన దర్యాప్తు చేస్తున్నారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ పూరన్ కుమార్‌పై తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేశారు. నిజాలు వెలుగులోకి రావడం కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్నట్లు రాశారు. పూరన్ కుమార్ ఇటీవల చండీగఢ్‌లోని తన నివాసంలో రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుల వివక్ష, వేధింపులు, అవమానాలతోనే బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆయన సూసైడ్ నోట్‌లో పేర్కొన్నారు. ఇందులో ఎనిమిది మంది అధికారుల పేర్లను చేర్చారు. ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించింది. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను బదిలీ చేసింది. ఈ క్రమంలో తాజాగా ఓ ఏఎస్సై ఆత్మహత్య చేసుకోవడం, అందుకు పూరన్ కారణమంటూ పేర్కొనడం కలకలం రేపుతోంది.

# పూరన్ ఆత్మహత్యపై సత్వర దర్యాప్తు!

(మొదటి పేజీ తరువాయి)

పూరన్ కుమార్ ఆత్మహత్యకు కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ, సీఎంలను డిమాండ్ చేశారు. బాధిత కుటుంబంపై ఉన్న ఒత్తిడిని తొలగించాలన్నారు. ఇక, ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపించిన సంగతి తెలిసిందే. బ్యూరోక్రసీ, పోలీస్ వ్యవస్థలో కుల వివక్ష ఉందనే ఆరోపణలు మరోసారి తెరపైకి వచ్చాయి. ఆయన ఆత్మహత్యపై తక్షణం స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా దర్యాప్తు జరపాలని, ఇందుకు కారకులైన



వారిపై చర్యలు తీసుకోవాలని హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ఐపీఎస్ అధికారి కుటుంబానికి సంబంధించినదని కాదని, కోట్లాది దళితుల ఆత్మ గౌరవానికి సంబంధించినదని అన్నారు. పూరన్ కుమార్ అక్టోబర్ 7న రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఎనిమిది పేజీల సూసైడ్ నోట్‌లో హర్యానా డీజీపీ శత్రుజీత్ కపూర్, రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజర్నియాతో సహా పలువురు పేర్లు ఆయన ప్రస్తావించారు. కుల వివక్ష, మానసిక వేధింపులు, పబ్లిక్‌లో అవమానించడం వంటి చర్యలకు వీరు పాల్పడ్డారని ఆరోపించారు.

# గ్రూప్-2 విజేతలకు 18న నియామక పత్రాలు

(మొదటి పేజీ తరువాయి)

శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఎడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి ప్రభుత్వ సర్వీస్ పట్ల ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, రిజ్వి, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీకే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.

# అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

సమాచారాన్ని తప్పనిసరిగా అందించాలంటూ సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ నాగరత్న ధర్మాసనం ఈ ఆదేశాలను జారీ చేస్తూ, దర్యాప్తు ప్రక్రియలో సహకరించడం ప్రతి నిందితుడి బాధ్యత. సిట్ అడిగిన వివరాలు ఇవ్వకపోవడం చట్టవిరుద్ధం, అని వ్యాఖ్యానించింది. ముఖ్యంగా ప్రభాకర్ రావు తన క్లౌడ్ డేటా, అలాగే యాపిల్ క్లౌడ్‌లో ఉన్న సమాచారం మొత్తం సిట్‌కు అందించాలన్నది కోర్టు స్పష్టం చేసింది. అదేవిధంగా, ఆన్‌లైన్ ఖాతాలకు సంబంధించిన యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌లు కూడా సిట్ అధికారులు పొందేలా చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. అయితే, ఆ సమాచారం సేకరణ సమయంలో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా హాజరై ఉండాలని కూడా కోర్టు సూచించింది. ఇది దర్యాప్తు పారదర్శకతను నిర్ధారించడమేనని పేర్కొంది. తద్వారా, సిట్ అధికారులు ఫోరెన్సిక్ బృందం సమక్షంలో డిజిటల్ ఆధారాలను సేకరించి దర్యాప్తును కొనసాగించవచ్చు. ప్రభాకర్ రావు లేదా ఇతర నిందితులు ఆ సమాచారాన్ని చెరిపేందుకు లేదా మార్చేందుకు యత్నించినట్లు తేలితే, ఆ అంశంపై తదుపరి కఠిన చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు హెచ్చరించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈ తీర్పు సిట్ దర్యాప్తుకు మరింత బలం చేకూర్చనుంది. డిజిటల్ ఆధారాలు సేకరణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన మార్గదర్శకాలు, ఈ కేసులో కొత్త మలుపు తిప్పే అవకాశముందని న్యాయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇక ప్రభాకర్ రావు సిట్ ఆదేశాలను పాటించి వివరాలు సమర్పిస్తారా లేదా అనే అంశం, రాబోయే రోజుల్లో ఈ కేసు దిశను నిర్ణయించనుంది.

# డూప్లికేట్, నకిలీ ఓట్లను వెంటనే డిలీట్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అభ్యర్థి చేసిన ఫేక్ ఐడీ కార్డుల పంపిణీ జరిగింది అని ఎన్నికల సంఘం కేసు నమోదు చేసింది. ఇవన్నీ జరిగిన తర్వాతనే మా పార్టీ కార్యకర్తలు, పార్టీశ్రేణులు మొత్తం వ్యవహారంలో పరిశీలన చేయడం జరిగింది. 43 ఓట్లు ఉన్న సాంస్కృతి అపార్ట్మెంట్స్ వెళ్లి చూశాము. అక్కడ ఉన్న ఓనర్ “మాకు సంబంధం లేదు” అని చెప్పారు. “ఇక్కడ ఉన్న వాళ్లకు, ఉన్న ఇంటి యజమానులకు, ఈ లిస్టులో ఉన్న వాళ్లకి ఎలాంటి సంబంధం లేదు” అని చెప్పారు.


బూత్ నంబర్ 125 లో ఒక ఇంట్లో 23 ఓట్లు ఉన్నాయి. 80 గజాలు మాత్రం ఉన్న ఇంట్లో ఎంతో మంది ఎందుకు వచ్చారు మాకు తెలవదని యజమాని చెప్పారు. ఈ మొత్తం వ్యవహారంలో ఎన్నికల అక్రమాల కోసం కిందిస్థాయి అధికారులను కాంగ్రెస్ పార్టీ ఉపయోగించుకుంటుంది అన్న అనుమానం ఉన్నది. కాంగ్రెస్ పార్టీ లీడర్‌కు సంబంధించిన ఇంట్లో 32 దొంగ ఓట్లు ఉన్నాయి. ఇక్కడ ఉన్న వ్యక్తులకు ఇతర నియోజకవర్గాల్లో ఓట్లు ఉన్నాయి.

ఇట్లా దొంగ ఓట్లు, రెండు మూడు ఓటర్ ఐడీ కార్డులు, ఇతర నియోజకవర్గాల్లో ఓట్లు ఉన్న వారి వివరాలను ఎన్నికల సంఘానికి ఇప్పటికే అందించాం. జూబ్లీహిల్స్ లో ఓటుగా నమోదు అయిన సిరిసిల్ల నివాసిని శ్రీనివాస్ రెడ్డి తో మాట్లాడితే, తనకు సంబంధం లేకుండానే తన ఓటును జూబ్లీహిల్స్ లో నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. తన పేరుతో దొంగ ఓటు రాయించారని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు.

ఒక్కొక్క వ్యక్తికి రెండు మూడు ఎపిక్ కార్డులు ఉన్నాయి. ఓట్లన్నిటిని కూడా ఎన్నికల షెడ్యూల్ కింద రాయించారు. ఇంత దిక్కుమాలిన, సిగ్గులేని చర్యలకు కాంగ్రెస్ పాల్పడింది. 42 ఓట్లు ఉన్నాయని ఓటర్ లిస్టులో పేర్కొన్న ఇంటి నెంబర్ తోని వెతికితే అసలు ఆ ఇల్లే లేదు. ఇంతటి దారుణాలు ఓటర్ల జాబితాలో చోటు చేసుకున్నాయి. ఇవన్నీ కూడా ఒకటే రోజు ఓటర్ల జాబితాలో నింపింది కాంగ్రెస్ ప్రభుత్వం.

సొంతంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ సొంత తమ్ముడి వెంకట్ ప్రవీణ్ యాదవ్ కు మూడు ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికి మూడు ఓట్లు ఉన్నాక స్వేచ్ఛగా ఓట్లు ఎట్లా జరుగుతాయని అని మేము అనుకోవాలి ఇంతకంటే దారుణమైన పరిస్థితి ఇంకా ఎక్కడ ఉంటుంది? ఈ మొత్తం వ్యవహారంలో ఎన్నికల కమిషన్ కి కలిసి పార్టీ తరఫున లేఖ కూడా ఇచ్చాము.

మేము అడిగింది అయితే 24 గంటలు దాటినా ఇప్పటిదాకా ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన లేదు. మరోసారి ఎన్నికల సంఘానికి మూడు ప్రధానమైన డిమాండ్స్ చేస్తున్నాం. మొత్తం కొత్తగా వచ్చిన 23 వేల ఓట్ల పైన సంపూర్ణ దర్యాప్తు జరగాలి.డూప్లికేట్, నకిలీ ఓట్లను వెంటనే డిలీట్ చేయాలి. ఈ ఓట్ల నమోదుకు పాల్పడిన, ఓట్ల అక్రమాలకు పాల్పడిన అధికారులు అందరి పైన చర్యలు తీసుకోవాలి.




ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం స్పందించాలి. ఎన్నికల సంఘానికి సంబంధించిన విశ్వసనీయత ప్రశ్నార్థకమైంది. వెంటనే ఈ అంశం పైన కేంద్ర ఎన్నికల కమిషన్ స్పందించాలి. మేము లేవనెత్తిన ప్రతి ఒక్క అభ్యంతరాన్ని పరిగణలోకి తీసుకొని దర్యాప్తు చేపట్టాలి. ఇంత స్పష్టంగా ఓట్ చోరీకి సంబంధించిన రుజువులన్నింటిని ప్రజల ముందు ఉంచాము.

కేవలం రెండు రోజుల్లోనే మా పార్టీ కార్యకర్తలు ఇన్ని అక్రమాలను గుర్తించ గలిగినప్పుడు ప్రభుత్వ అధికార యంత్రాంగం మొత్తం కలిగిన ఎన్నికల కమిషన్ ఎందుకు అక్రమాలను గుర్తించి తొలగించలేక పోతున్నది? 24 గంటలు దాటినా ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి స్పందన రాలేదు కాబట్టి రేపు హైకోర్టుకి వెళ్తాం.

### తెలంగాణ ఓట్ చోరీ అంశం పైన రాహుల్ గాంధీ స్పందించాలి

బీహార్ లో జరిగింది ఓటు చోరీ. తెలంగాణలో చోరీ ఓట్లతో కాంగ్రెస్ ఎన్నికలలో గెలవాలని చూస్తుంది. రాహుల్ గాంధీ రాజ్యాంగం ప్రతులను చేతిలో పట్టుకొని బీహార్‌లో ఇతర రాష్ట్రాల్లో నీతి సూక్తులు వల్లె వేస్తు న్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో మాత్రం దొంగ ఓట్లతో ఎన్నికలకు గెలవాలని ఆ పార్టీ ప్రయత్నం చేస్తున్నది.

కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కింది అధికారులతో కుమ్మక్కైన అంశాన్ని రాహుల్ గాంధీ పరిగణలోకి తీసుకొని వీటి పైన ఇక్కడ జరిగిన దొంగ ఓట్ల అంశం పైన రాహుల్ గాంధీ స్పందించాలి. బీహార్లో రాహుల్ గాంధీ లేవనెత్తిన ఓట్ చోరీ అంశంతో పోల్చితే ఇది తక్కువ ఏమీ కాదు. తమ సొంత పార్టీ అధికారంలో ఉన్నచోట ప్రభుత్వాధికారులు కాంగ్రెస్తో కుమ్మక్కైన అంశం పైన స్పందించాలి. సొంతంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఇంటిలోనే కుటుంబ సభ్యునికి మూడు దొంగ ఓట్లు ఉన్నప్పుడు కూడా రాహుల్ గాంధీ స్పందించాలి. కాంగ్రెస్ పార్టీ సిగ్గు లేకుండా ఎన్ని రకాల ఎన్నికల అక్రమాలకు పాల్పడితే రాహుల్ గాంధీ చెప్పకుండా స్పందించాలి. ఈ అంశం పైన రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ స్పందించాలి.

# రిజర్వేషన్ల ఆశలపై నీళ్లు చల్లారు

(మొదటి పేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. తామంతా రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో నోటికాడ బుక్క ఎత్తిపోయిందన్నారు. ఇది తమను ఎంతగానో ఆందోళనకు గురిచేసిందన్నారు. మంగళవారం బీసీ సంఘాల తెలంగాణ బంద్ పోస్టర్స్‌ని ఆర్.కృష్ణయ్య, కోదండరాం, జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ సంఘాల నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్స్‌పై హైకోర్టు స్టే ఇవ్వడంతో న్యాయం జరుగలేదని పేర్కొన్నారు. హైకోర్టు స్టే ఇచ్చి బీసీల నోటికాడి ముద్దను లాక్కుందని విమర్శించారు. బీసీలకు అవమానం, అన్యాయం జరిగిందని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సంఘాలు చెప్పిన అంశాలు ఆమోదయోగ్యంగా ఉన్నాయని టీజేఎస్ అధ్యక్షులు, ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు. బీసీ బంద్‌కి ఇప్పటికే సంపూర్ణ మద్దతు ప్రకటించామని కోదండరాం పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్స్‌ని అడ్డుకోవద్దని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ నెల 18వ తేదీన నిర్వహించే తెలంగాణ బంద్‌కి సంపూర్ణ మద్దతు తెలపాలని బీసీ జేఏసీ తెలంగాణ జన సమితి నేతలు తమ కార్యాలయానికి వచ్చి అడిగారని తెలిపారు. తమ కంటే ముందే బంద్‌కి కోదండరాం సంపూర్ణ మద్దతు తెలిపారని గుర్తుచేశారు. కోదండరాం మద్దతుతో బంద్ వందశాతం సక్సెస్ అయినట్లేనని చెప్పుకొచ్చారు. తెలంగాణ ఉద్యమాన్ని నడిపించిన నాయకుడు కోదండరాం అని ప్రశంసించారు. తెలంగాణలోని రెండున్నర కోట్ల బీసీల హక్కుల కోసం ఈ బంద్ చేస్తున్నట్లు వివరించారు. తెలంగాణ సమాజం ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కులగణన చేపట్టిందని గుర్తుచేశారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్స్ కోసం బిల్లు రూపకల్పన చేశారని జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీసీల నోటికాడి ముద్దను కొంతమంది లాక్కుంటున్నారని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్స్ వ్యతిరేకులారా.. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని సూచించారు. అఖిల పక్షాన్ని రాష్ట్రపతి, ప్రధానిని కల్పించాలని కోరారు. రాష్ట్రపతి, ప్రధాని అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే.. వారి ఇళ్ల ముందు ధర్నా చేపట్టాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ సూచించారు.

# రిజర్వేషన్లు బిసిల హక్కు

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రిజర్వేషన్ల సాధన కోసం ప్రొఫెసర్ పీఎల్. విశ్వేశ్వర్‌రావు నేతృత్వంలో ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇతర సంఘాలతో కలిసి ఈ కమిటీ కృషి చేస్తుందన్నారు. రిజర్వేషన్ల అంశంపై కొన్ని పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయి. కేసులు వేసిన వ్యక్తులకు మద్దతు తెలుపుతూ.. బీసీలకు అన్యాయం జరిగిందని ప్రచారం చేస్తున్నాయి. తెజసకి రెండు నాలుకల ధోరణి లేదు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు తెలుపుతుంది.

కేంద్రంపైన ఒత్తిడి తీసుకొచ్చి బీసీ బిల్లును ఆమోదించేందుకే మా పోరాటం అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ర్యాలీలు, సమావేశాలు, ధర్నాలు నిర్వహిస్తామని తెజస ఉపాధ్యక్షుడు పీఎల్. విశ్వేశ్వర్‌రావు అన్నారు. సుప్రీం కోర్టులో న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. 16న గవర్నర్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్లపై తెజస పలు తీర్మానాలు చేసింది. బీసీ సంఘాలు 18న నిర్వహించే బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించింది. మరోవైపు బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడంలో న్యాయం లేదని ఎంపీ, బీసీ రిజర్వేషన్ల సాధన సమితి కన్వీనర్ ఆర్. కృష్ణయ్య తెలిపారు. స్టే ఇవ్వడం ద్వారా బీసీల నోటికాడ ముద్దను లాక్కుందని వ్యాఖ్యానించారు. బీసీల వాదన వినకుండా కోర్టు ఏకపక్షంగా స్టే ఇచ్చిందన్నారు.

# 42శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

జీవితాలు బాగుపరచాలని చిత్తశుద్ధితో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. అడుగడుగున బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తూ వచ్చినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఎక్కడ వెనక్కు తగ్గలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృతంలో ముందుకు వెళ్లామని చెప్పారు.

ఆర్డినెన్స్ తీసుకొచ్చి జీవో ఇచ్చి ఎన్నికలకు వెళ్లేందుకు పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించామని.. కానీ రాష్ట్ర హైకోర్టు జీవో 9 పై స్టే విధించిందన్నారు. పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలకు వెళ్లాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని పీసీసీ చీఫ్ అన్నారు. పూర్తి వివరాలతో హైకోర్టులో వాదించినప్పటికీ స్టే విధించారని తెలిపారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వం తరఫున ఎస్ఎల్పీ దాఖలు చేశామని.. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో దాదాపు గంట పాటు చర్చించినట్లు చెప్పారు. అన్ని విషయాలను కూలంకుషంగా చర్చించామన్నారు. గురువారానికి కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. హైకోర్టు పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలని చెప్పిన నేపథ్యంలో బాధతో సుప్రీంకోర్టుకు వచ్చినట్లు వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సుప్రీంకోర్టులో పిటిషన్ వేశామని.. న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడతే అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని.. కానీ ఇప్పుడు మాట మార్చి బీజేపీ, బీఆర్ఎస్ వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. 42? రిజర్వేషన్లు ఎక్కడా తగ్గకుండా ముందుకు వెళ్తున్నామని.. సుప్రీంకోర్టులో న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు.

తమది న్యాయబద్ధమైన కోరిక అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో మహేష్ గౌడ్ మంగళవారం భేటీ అయ్యారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం తరఫున గట్టి వాదనలు వినిపించాలని సీనియర్ న్యాయవాదిని మహేష్ కుమార్ గౌడ్ కోరారు.

# నీటిపాదరుదల శాఖలో కుదుపు


## 106మంది ఇంజనీర్ల తక్షణ బదిలీ


**హైదరాబాద్,అక్టోబర్14(అక్షరగళం):** నీటిపారుదల శాఖలో అవినీతి అధికారుల వ్యయహారం కలకలం రేపుతున్న తరుణంలో ..హైదరాబాద్ సర్కిల్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా 106 మంది ఇంజినీర్లను బదిలీ చేస్తూ నీటిపారుదలశాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా ఉత్తర్వులు జారీ చేశారు.

ఎన్‌వోసీల జారీ విషయంలో ఇంజినీర్లపై వచ్చిన ఆరోపణల ఆధారంగా ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. బదిలీ అయిన ఇంజినీర్లలో ఈఈలు, డీఈఈలు, ఏఈఈఈలు ఉన్నారు. గతంలో వచ్చిన ఆరోపణలతోపాటు, క్షేత్ర స్థాయిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు రావడంతో సమూల ప్రక్షాళన చేసేందుకు ప్రభుత్వం క్షేతస్థాయి ఇంజినీర్లను బదిలీ చేసింది. హైదరాబాద్ సర్కిల్ పరిధిలోనే 60 మందికిపైగా ఇంజినీర్లపై బదిలీ వేటు వేయడం గమనార్హం. వీరంతా ఒకేచోట తిష్టవేసి అక్రమలకు పాల్పడుతున్నారని ప్రభుత్వానికి నివేదికలు అందాయి. దీంతో వీరిని బదిలీలతో సమస్యకు చెక్ పెట్టాలని చూస్తోంది.

# నల్గొండ బొట్టుగూడ ప్రభుత్వ స్కూల్‌కు కోమటి రెడ్డి ప్రతీక్ పేరు

- సుమారు 8కోట్లతో నూతన స్కూల్ భవన నిర్మాణం చేసిన కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్
- శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ప్రైమరీ & హై స్కూల్ స్థానంలో కార్పోరేట్‌కు దీటుగా అత్యాధునాతన సౌకర్యాలతో భవనాన్ని నిర్మించిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి
- నల్లగొండలో పేదల విద్యా, వైద్యానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్న మంత్రి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మంత్రి కోమటి రెడ్డి



**హైదరాబాద్:** నల్గొండ జిల్లా కేంద్రంలోనీ బొట్టుగూడ ప్రభుత్వ స్కూల్ కు “కోమటి రెడ్డి ప్రతీక్” ప్రభుత్వ పాఠశాల గా నామకరణం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ ప్రైమరీ & హై స్కూల్ స్థానంలో కార్పోరేట్ స్కూల్స్ కు దీటుగా అత్యఅధునాతన సౌకర్యాలతో నూతన భవన నిర్మాణానికి మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పూనుకున్నారు .

కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా సుమారు 8కోట్ల వ్యయంతో నూతన స్కూల్ భవన నిర్మాణం చేశారు. ఈ పాఠశాలను తెలంగాణలో టాప్ మోడల్ స్కూల్ గా తీర్చిదిద్దుతామని మంత్రి పేర్కొన్నారు.

1,2వ తరగతి నుండే పిల్లలు ప్రపంచంతో పోటీపడే విధంగా ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించేందుకు వీలుగా కంప్యూటర్ విద్య,డిజిటల్ క్లాసులు,ఇంగ్లీష్,ఉర్దూ మీడియం బోధనకు బెస్ట్ టీచింగ్ ఫ్యాకల్టీని ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నియమించనున్నట్లు తెలిపారు.

కార్పోరేట్‌కు దీటుగా మెరుగైన విద్యా “కోమటి రెడ్డి ప్రతీక్ బొట్టుగూడ ప్రభుత్వ స్కూల్లో అందనుందని, స్కూల్లో అడ్మిషన్ కోసం కార్పోరేట్ స్కూల్స్ కంటే డిమాండ్ పెరుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అన్ని రకాల సకల సౌకర్యాలతో కూడిన పక్కా భవనంలో పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో బొట్టుగూడ స్కూల్ నిర్మించామని,రానున్న మూడేళ్లలో దశల వారీగా నియోజకవర్గంలోని అన్ని అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు అధునాతన సౌకర్యాలతో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. బొట్టుగూడ స్కూల్ తో అది ప్రారంభించామని మంత్రి తెలిపారు.

ఇప్పటికే నల్గొండలో సుమారు 10కోట్ల విలువ గల కోమటి రెడ్డి ప్రతీక్ జూనియర్ కళాశాల అధునాతన కాంప్లెక్స్ భవనం నిర్మించామని, తిప్పర్తి,కనగల్ జూనియర్ కళాశాలలు కోమటి రెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోడల్ కాలేజీలుగా మార్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. PHCల అప్ గ్రేడ్‌కు శ్రీకారం చుట్టినట్టు గుర్తు చేశారు.

ఇటీవల నల్గొండ GGHలో హైదరాబాద్ టాప్ కార్పోరేట్ హాస్పిటల్స్ లో కూడా లేని అధునాతన లాప్రోస్కోపీ యూనిట్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని, గైనకాలజిస్ట్ విభాగాన్ని అభివృద్ధి తెలిపారు.

బొట్టుగూడ స్కూల్‌కు తన కుమారుడు “కోమటి రెడ్డి ప్రతీక్” ప్రభుత్వ పాఠశాల గా నామకరణం చేయడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేస్తూ.. భావోద్వేగానికి లోనయ్యారు. జీవో ఇచ్చిన ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి, అందుకు కృషి చేసిన అధికారులకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఒకటి,రెండు నెలల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పాఠశాలను ప్రారంభిస్తామని మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు.



తెలుగు దినపత్రిక https://aksharagalam.com

అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలంగాణ రౌండప్


## పోగొట్టుకున్న మొబైల్స్‌ను బాధితులకు అప్పగింత



**కల్వకుర్తి అక్టోబర్ 14( అక్షర గళం):**
నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆదేశాల అనుసారం సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ చేసి పోగొట్టుకున్న 16 మంది బాధితులకు మంగళవారం కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఎస్సై మాధవరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ చేతుల మీదుగా పోగొట్టుకున్న వారికి అందించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐలు పాల్గొన్నారు.



## 'ఓటు చోరీ'కి మద్దతుగా సంతకాల సేకరణ

**ఆమనగల్లు, అక్టోబర్ 14 (అక్షర గళం):**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతోందని, అక్రమంగా ఓటర్ల పేర్లు తొలగిస్తుందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కడ్తాల్ మండలం మక్తమాదారం గ్రామంలో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపు మేరకు గ్రామంలో ఇంటింటికి వెళ్లి 'ఓటు హక్కు వినియోగం – ప్రజాస్వామ్య రక్షణ' పేరుతో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్ మాట్లాడుతూ.. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్న బీజేపీ కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని, రాహుల్ గాంధీ చేపట్టిన ఈ ఉద్యమానికి సంఘీభావం తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఆర్కోటం సురేష్, యాట సురేష్, యాట రమేష్, క్రాంతి, కరీం, సమీర్, అశ్వినీ, మంజుల, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీకి శుభాకాంక్షలు తెలిపిన గోలి శ్రీనివాస్ రెడ్డి

**ఆమనగల్లు, అక్టోబర్ 14 (అక్షర గళం):**
నూతనంగా నియమితులైన తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డిని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం హైదరాబాద్ లోని డిజిపి



కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలే పదవీ బాధ్యతలు స్వీకరించిన డీజీపీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..డీజీపీ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శివదర్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ సజావుగా సాగాలని ఆయన ఆకాంక్షించారు.

## ఓట్ల చోరీ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం

**దేశంలో ప్రతిచోట బిజెపి ఓటు చోరీకి పాల్పడింది.**

**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి**

**కల్వకుర్తి అక్టోబర్ 14 ( అక్షర గళం):** దేశంలో ఓట్ల చోరీకి పాల్పడిందని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయకుమార్ రెడ్డి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ కల్వకుర్తి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి అన్నారు.



మంగళవారం ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో గ్రామంలో వందమంది సంతకాల సేకరణ చేపట్టాలని ఏఐసీసీ పిలుపుమేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాలతో కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో ఓటు చోరికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమాన్ని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి. కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సంతకాల సేకరణను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పెద్ద ఎత్తున ఓటు చోరీ చేసి మూడవసారి అడ్డదారిలో అధికారాన్ని చేపట్టిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శశి రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తలసాని లక్ష్మారెడ్డి. సుధాకర్ రెడ్డి. నిజాముద్దీన్. తలసాని జిత్తు రెడ్డి. దస్తగిరి, దున్న భాస్కర్, సుధాకర్ రెడ్డి, భారతమ్మ, మేకల పాండు, పల్సర్ జంగయ్య గౌడ్, దున్న రామాంజనేయులు, మేకల స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.






## జమ్మిగడ్డ భూ కబ్జా దారులకు హైకోర్టులో చుక్కెదురు

- **12 గుంటల స్థలానికి ఫెన్సింగ్ వేసిన కాప్రా తహసిల్దార్ సుచరిత**
- **ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అధికారులకు ఫిర్యాదు**

**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 14, (అక్షర గళం):**
ఏఎస్ రావునగర్ డివిజన్ జమ్మిగడ్డలోని 199/1, 376 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూములలో భూ కబ్జాలకు పాల్పడిన భూ కబ్జా దారులకు మంగళవారం హైకోర్టులో చుక్కెదురైంది. హైకోర్టులో డబ్ల్యూపి 31099/2025తో స్టే కోసం భూ కబ్జా దారులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అసలు అవీ ప్రభుత్వ భూములా..! కాదా అన్న విషయాన్ని తహసిల్దార్ లేదా కలెక్టర్ నిర్ణయించాలని కోర్టు తేల్చి చెప్పింది.

ఈ విషయంలో ఫిర్యాదు దారు, స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డిని ప్రతి వాదిగా చేర్చకుండా నిజాలను దాచిపెట్టి కోర్టును సంప్రదించారు. విషయం తెలుసుకున్న ఫిర్యాదు దారు సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి చివరి నిమిషంలో తన న్యాయవాది ద్వారా వాస్తవాలను న్యాయమూర్తి దృష్టికి తీసుకు వచ్చారు. ఫిర్యాదుదారు శిరీష సోమశేఖర్ రెడ్డి వాదనతో ఏకీభవించిన కోర్టు స్టే ఇవ్వడానికి నిరాకరించింది. ఫిర్యాదుదారును ప్రతి వాదిగా చేర్చి వాస్తవాలను కోర్టు ముందు ఉంచాలని ఆదేశించింది. అదే విధంగా తహసిల్దార్ ఇచ్చిన నోటీసులపై వివరణ ఇవ్వకుండా కోర్టును సంప్రదించడమేమిటని న్యాయమూర్తి ప్రశ్నించారు.

నోటీసులకు తహసిల్దార్‌కు సమాధానం ఇవ్వాలని, సంతృప్తి చెందని పక్షంలో కలెక్టర్‌ను సంప్రదించాలని న్యాయమూర్తి సూచించారు. ఇదిలా ఉండగా కబ్జాదారులు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని సంప్రదించారు. ప్రభుత్వ భూముల్లో కబ్జాలను సహించేది లేదని విజయేందర్ రెడ్డి తేల్చి చెప్పారు. అంతే కాకుండా జమ్మిగడ్డలో కబ్జా చేయగా మిగిలిన దాదాపు 12 గుంటల స్థలాలకు కాప్రా తహసిల్దార్ సుచరిత ఆధ్వర్యంలో కడిలతో ఫెన్సింగ్





వేశారు.

దీంతో కబ్జాదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ఏఎస్ రావునగర్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి, సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరు గగన్ కుమార్‌లు చేస్తున్న కృషిని పలువురు ప్రశంసిం చారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న స్థలాల్లో ప్రజా ఉపయోగ కరమైన పనులకు ఉపయోగించాలని వారు సూచించారు. కబ్జా దారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు చర్లపల్లి కాలనీల కుటుంబాలు మేడ్చల్ జిల్లా కలెక్టర్, జిల్లా రెవిన్యూ ఉన్నతాధికారులకు, కాప్రా మండల రెవెన్యూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించ నున్నట్లు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు అండగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

**ఆమనగల్లు, అక్టోబర్ 14 (అక్షర గళం):**
కడ్తాల్ మండలంలోని ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదిగా ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ అందించారు. గానుగమర్ల తండ గ్రామ పంచాయతీకి చెందిన నేనవత్ సోమ్లా హార్ట్ ఎటాక్‌తో మంగళవారం మరణించారు. వారి పార్ధవ దేహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. సోమ్లా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనో ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం వారికి ట్రస్టు ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా సోమవారం సాయంత్రం కడ్తాల్ గ్రామానికి చెందిన జల్కం శేఖర్ యాక్సిడెంట్లో మరణించారు.

వారి కుటుంబానికి పరామర్శించి ట్రస్టు ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ముదివెన్ గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కాశీనాథ్ రెడ్డి మృతదేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి పరామర్శిం



చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి, హరిచంద్ నాయక్, డైరెక్టర్ జోగు వీరయ్య, సేవ్య నాయక్, వెంకటయ్య, నాయకులు శ్రీను నాయక్, పొట్టి శీను, వినోద్, గోపాల్, హెచ్ఆర్ మహేష్, శంకరయ్య, సక్రు, సిహెచ్ మహేష్, శ్రీకాంత్, చందర్, శంకర్ నాయక్, వెంకటేష్, ముత్యాలు, బిక్షపతి, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు వినతి

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన చైర్‌పర్సన్ యాట గీతా నర్సింహా**

**ఆమనగల్లు, అక్టోబర్ 14 (అక్షర గళం):**
ఆమనగల్లు మార్కెట్ యార్డులో కంది, మొక్కజొన్న, వేరుశెనగ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అనుమతించాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మార్కెట్ చైర్ పర్సన్ యాట గీతా నర్సింహా కోరారు. మంగళవారం ఈ మేరకు సచివాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు.

ఆయా కొనుగోలు కేంద్రాలు అందుబాటులో లేక రైతులు దిగుబడిని అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు సౌకర్యంగా ఉండడంతో పాటు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. మార్కెట్ యార్డుకు కూడా కొనుగోలు కేంద్రాల ద్వారా ఆదాయం లభిస్తుందని గీత నరసింహా




వినతి పత్రంలో పేర్కొన్నారు. స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వపరంగా అనుమతిస్తామని తెలిపినట్లు గీతా నర్సింహా చెప్పారు. సీజన్ ప్రారంభం వరకు ఆయా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపడుతామని అన్నారు.

అదేవిధంగా మార్కెట్ యార్డులో పలు అభివృద్ధి పనులకు, రైతులకు సౌకర్యాలు కల్పనకు , యార్డు పరిధిలోని కడ్తాల్‌లో గోదాముల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రిని కోరినట్లు తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా 100 శాతం సబ్సిడీపై రైతులకు అందజేసే మేలు రకం వేరుశనగ విత్తనాల పంపిణీని కార్యక్రమంలో మార్కెట్ చైర్పర్సన్ పాల్గొన్నారు. మంత్రితో కలిసి తలకొండపల్లి, ఆమనగల్లు మండలాల రైతులకు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. అధిక దిగుబడులను ఇచ్చే నూనే గింజల పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని మంత్రి తెలిపినట్లు గీత నర్సింహా పేర్కొన్నారు. కార్యక్రమంలో తలకొండపల్లి పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, నాయకులు నింగారి కృష్ణయ్య దుర్గని జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర డీజీపీని కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి.



**కల్వకుర్తి అక్టోబర్ 14 అక్షర గళం):** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా పదవి బాధ్యతలు చేపట్టిన డీజీపీ శివధర్ రెడ్డిని మంగళవారం రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభా కాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డీజీపీ శివధర్ రెడ్డి నేతృ త్వంలో శాంతిభద్రతలు విఘాతం కలగకుండా ప్రజలలో నమ్మకాన్ని పెంపొందిస్తారని ఆకాంక్షించారు.

## ప్రభుత్వ కళాశాల భవన నిర్మాణం కోసం ఎమ్మెల్యేను కలిసిన ఉన్నతి శిక్ష వ్యవస్థాపకులు

**కల్వకుర్తి అక్టోబర్ 14( అక్షర గళం):** తలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వ కళాశాలకు భవన నిర్మాణ కోసం స్థలాన్ని కేటాయించాలని ఉన్నత శిక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర సుధాకర్ రెడ్డి, కార్యదర్శి



రఘుపతి, దిశా రిపోర్టర్ చంద్రకుమార్ మంగళవారం ఎమ్మెల్యేను సాధారణంగా కలిసి పుష్ప గుచ్ఛ అందజేసి మర్యాదపూర్వకంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యుఎస్ చైర్మన్ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి స్థలాన్ని గుర్తించే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్ర పాండురంగారెడ్డి, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు చేపట్టాలని వినతి

**ఆమనగల్లు, అక్టోబర్ 14 (అక్షర గళం):**

ఆమనగల్లు మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు ఆదర్శనగర్, పద్మశాలి కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టాలని ఆ వార్డు మాజీ కౌన్సిలర్ బైకని యాదమ్మ శ్రీశైలం యాదవ్ మంగళవారం ఆయా కాలనీ వాసులతో కలిసి మున్సిపల్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ దీపాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వినతి పత్రం అందజేశారు. డ్రైనేజీ లేక పందులు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు. విద్యుత్ దీపాలు లేక ఇళ్లల్లోకి పాములు వస్తున్నాయని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా



పనులను చేపట్టాలని యాదమ్మ శ్రీశైలం యాదవ్ కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కమిషనర్ శంకర్ నాయక్ టెండర్లు జరిగిన ఇంకా పనులు చేపట్టలేదని అన్నారు. వారం రోజుల్లోగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ దీపాల సమస్యలను పరిష్కరిస్తా అని హామీ ఇచ్చారు. వినతి అందజేసిన వారిలో బైకని అశోక్ యాదవ్, సముద్రాల వెంకటేష్ యాదవ్, తోట నర్సింహా యాదవ్, జగదీశ్ చారి, ఎర్రవోలు యాదయ్య, కావాటి వెంకటయ్య యాదవ్, దుడ్డు పర్వతాలు, తోట పర్వతాలు, బైకని శేఖర్, మంగలి వినయ్, బంటి యాదవ్, తోట రాజు, రాందాస్, కృష్ణయ్య, రంగయ్య, పూల వెంకటేష్, తోట యాదయ్య తోట శేఖర్, బండ్ల నారాయణ, గంజి శీను, శివ, ఈశ్వరయ్య, నారమోని యాదయ్య, జంగయ్య, ఆరిఫ్, మంగలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

### ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి

**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 14, (అక్షర గళం):**

కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఏఎస్ రావునగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం కుషాయిగూడలోని కార్పొరేటర్ కార్యాలయంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో



ఘన విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యుల ను ఆమె ఘనంగా సన్మానించారు. ఉప్పల ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు వివిఎస్ఎన్ సత్యనారాయణ (నాగు) ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్. రాజిరెడ్డి జి. రమేష్, ప్రధాన కార్యదర్శి జి. సద్గుణచారి, సంయుక్త కార్యదర్శిగా కె. చంద్రారెడ్డి, ఎన్. శశిధర్ రావు, బి. నరసింహారెడ్డి, కోశాధికారిగా సిహెచ్. కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తాం

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా,అక్టోబర్ 14,(అక్షర గళం):**

చర్లపల్లి డివిజన్‌లోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ప్రాంతంలోని సమస్యలను స్వయంగా పరిశీలిస్తూ, ప్రజల అవసరాలను గుర్తించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చర్లపల్లి పరిధిలోని సాయి నగర్, ఛక్రిపురం, రామకృష్ణ నగర్, డబుల్ బెడ్ రూం కాలనీ, లక్ష్మి నగర్, డీసీ కాలనీ, చర్చి కాలనీ, పెద్ద చర్లపల్లి, శ్రీ సాయి గణేష్ నగర్, ఈసీ నగర్, బి.ఎన్.రెడ్డి నగర్ వంటి ప్రాంతాల్లో ఇప్పటికే మంజూరు చేసిన రోడ్లు, డ్రైనేజ్, స్టార్మ్ వాటర్ డ్రెయిన్, వీధి దీపాల పనులను పర్యవేక్షించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...

"చర్లపల్లి డివిజన్‌లో మౌలిక వసతుల కొరతలపై ప్రజలు



చాలా కాలంగా ఎదురుచూస్తున్నారు. వీధి దీపాలు, తాగునీటి పైపులైన్లు, సివరేజ్ వ్యవస్థ, సీసీ రోడ్ల పనులు వేగంగా పూర్తి చేయించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించాను. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటాను," అని తెలిపారు.అలాగే, చర్లపల్లి ప్రాంతంలో డబుల్ బెడ్ రూం గృహాల పంపిణీ, క్రొత్త పార్కులు, మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, పాఠశాలల మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి కార్యక్రమాలు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రజల అభ్యున్నతి, ప్రాంత అభివృద్ధే నా ప్రధాన ధ్యేయం. చర్లపల్లి డివిజన్‌ను ఆధునిక సౌకర్యాలతో మలచడం నా లక్ష్యం" అని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు ఎమ్మెల్యేకు తమ సమస్యలను వివరించగా, ఆయన వాటిని నోటు చేసుకుని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక ప్రజలతో మమేకమవుతూ, పలు అభివృద్ధి పనులను పరిశీలించిన దృశ్యాలు ఆకట్టుకున్నాయి.

# ఆమనగల్లును అభివృద్ధి చేస్తాం..

### - ఎంపీ మల్లు రవి

**ఆమనగల్లు, అక్టోబర్ 14 (అక్షర గళం):**

ఆమనగల్లు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామని నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. మంగళవారం ఆమనగల్లు పట్టణంలో అరబిందో ఫార్మసీ సహకారంతో రూ.4 కోట్లతో నూతనంగా నిర్మించే బీసీ హాస్టల్ భవన నిర్మాణ పనులను స్థానిక నాయకులతో ఆయన పరిశీలించారు. పనులను నాణ్యతంగా చేపట్టాలని, వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని ఎంపీ మల్లు రవి సూచించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని, ప్రజలకు ఉచిత వైద్యం, విద్య అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు జరిగిన కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు వస్పుల మానయ్య, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కాలే మల్లయ్య, గాజుల శ్రీను, శ్రీను నాయక్, కొప్పు రాఘవేందర్, కిషన్ నాయక్ తదితరులు ఉన్నారు.



# కొంపల్లి బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా ఆదిరెడ్డి రాజిరెడ్డి జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిథిగా హాజరైన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్.మరియు బీజేపీ నాయకులు.

**కొంపల్లి,అక్టోబర్-14(అక్షర గళం):**

మేడ్చల్ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి రాజిరెడ్డి జన్మదిన వేడుకల ఘనంగా మంగళవారం నాడు వారి



స్వగృహంలో కొంపల్లి మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథులుగా పాల్గొని కేక్ కట్ చేసి శాలువతో సత్కరించి జన్మదిన శు



భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన అల్పాహారం కార్యక్రమంలో పాల్గొని అల్పాహారం చేసిన అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ రాజిరెడ్డి గారిది నాది ముప్పై ఐదు సంవత్సరాల స్నేహం అని వారు రాజకీయంగా మరియు ఆర్థికంగా దినదినాభివృద్ధి చెందాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంచార్జి అధ్యక్షులు మల్లారెడ్డి, రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు విక్రమ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డి, కొంపల్లి పట్టణ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్,రాష్ట్ర మహిళా మోర్చ అధికార ప్రతినిధి సరిత రావు, అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు, బీజేపీ నాయకులు బక్క శంకర్ రెడ్డి, రాజు,మాధురి,మధు,మహేందర్ సాగర్,ప్రకాష్ రావు,మహేశ్వర్ రెడ్డి, నర్సింగ్ రావు,సత్యనారాయణ, నరసింహ మరియు కొంపల్లి బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఐక్యతకు నిదర్శనం అలయ్.. బలయ్

**ఆమనగల్లు, అక్టోబర్ 14 (అక్షర గళం):**

ఆమనగల్లు పట్టణంలో అలయ్.. బలయ్ కార్యక్రమానికి వేదికైంది. మంగళవారం దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని భవాని గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమం ఆలరించింది.

పార్టీలు కతీతంగా ఏర్పాటు చేసుకున్న దసరా ఉత్సవ కమిటీ అదేవిధంగా దసరా ఉత్సవాలకు సహకరించిన దాతలకు మరియు ఉత్సవ కమిటీ సభ్యులను దసరా ఉత్సవ కమిటీ సభ్యులు కండువాలు కప్పి, షీల్డ్ అందించి ఒకరినొకరు ఆలింగనం చేసుకున్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి



మాట్లాడుతూ.. పట్టణ కేంద్రంలో మొదటిసారిగా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహించడం అభినంద నీయమన్నారు. అలయ్ బలయ్ కార్యక్రమం ఐక్యతకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు. దసరా పండుగ అనంతరం అందరం ఆత్మీయంగా కలుసుకోవడానికి అలయ్ బలయ్ నిర్వహించామని, వచ్చే ఏడాది మరింత వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ సభ్యులు కండే హరిప్రసాద్, గుర్రం కేశవులు, భీమనపల్లి దుర్గయ్య, అప్పం శ్రీనివాసులు, పత్యనాయక్, గోరటి నర్సింహా, మండ్లి రాములు, కండె భాస్కర్, వస్పుల మానయ్య, కాలే మల్లయ్య, చెక్కల లక్ష్మణ్, చెన్నకేశవులు, శ్రీకాంత్ సింగ్, వస్పుల సాయిలు, నిరంజన్ గౌడ్, ఎర్రవోలు మహేష్, రవి రాథోడ్, పద్మ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో విద్యారంగం ప్రతిష్టాత్మకం

- ప్రతి విద్యార్థి స్కూల్లో ఉండాలి
- జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

హైదరాబాద్ (అక్షర గళం): ప్రజా ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతిష్టాత్మంగా తీసుకుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బెస్ట్ అవైలబుల్ స్కీం ప్రగతిని సమీక్షించారు.

బెస్ట్ అవైలబుల్ స్కీం కింద నిధులకు సంబంధించిన ఒప్పందం పాఠశాల యాజమాన్యాలు, జిల్లా యంత్రాంగం మధ్యన జరిగింది. ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే పాఠశాల యాజమాన్యాలు జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలి తప్ప విద్యార్థులను బయటికి పంపడానికి వీలులేదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు, డీఈవోలు, సంక్షేమ శాఖల అధికారులు ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకొని బెస్ట్ అవైలబుల్ స్కీం కింద ఎంపికైన ప్రతి విద్యార్థి పాఠశాలలో ఉండేలా వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

విద్యా హక్కు చట్టం, బెస్ట్ అవైలబుల్ స్కీం ఏం చెబుతుంది, పాఠశాల యాజమాన్యాలు, ప్రభుత్వ యంత్రాంగం మధ్య జరిగిన ఒప్పందం లో ఏ ఏ అంశాలు ఉన్నాయో పాఠశాలల యాజమాన్యాలను పిలిచి వివరించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం కింద పాఠశాలల వారీగా ఉన్న బకాయిల వివరాలను వెంటనే పంపాలని కలెక్టర్లకు సూచించారు. బకాయిల్లో కొంత మొత్తాన్ని వెంటనే విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యా, వైద్య రంగాలపై జిల్లా కలెక్టర్లు సీరియస్ గా దృష్టి సారించాలని పెండింగ్ బిల్స్ ఏమైనా ఉంటే ఆర్థిక శాఖ దృష్టికి తీసుకురావాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులు రాకపోతే కొన్నిచోట్ల పాఠశాలలు మూత వేశారని సమాచారం ఉంది. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ నిధులు ఎప్పటికప్పుడు రాకపోతే కొన్ని పాఠశాలలు మూసివేసే



పరిస్థితి ఉందని అధికారులు నివేదిస్తున్నారు.

కేవలం బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులపై ఆధారపడితే అది ప్రముఖ పాఠశాల ఏ విధంగా అవుతుందని జిల్లా కలెక్టర్లను డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. డీఈవో లు వెంటనే అన్ని బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ను సందర్శించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎంత ఉంది? ప్రభుత్వ నిబంధనలు సరిగా పాటిస్తున్నారా? లేదా? ఆయా పాఠశాలల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉన్నాయి? వెంటనే నివేదిక సమర్పించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు.

గడిచిన ఏడు సంవత్సరాలుగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల వివరాలు సేకరించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రస్తుతం ఆ విద్యార్థులంతా ఎక్కడ ఉన్నారు, ఏం చేస్తున్నారు, ఉన్నత విద్యకు వెళ్లారా ?లేదా? తదితర వివరాలు సేకరించాలని ఆదేశించారు.

జిల్లా కలెక్టర్లు, అధికారులు స్వయంగా పర్యవేక్షించి బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కొనసాగుతున్న పాఠశాలల యాజమాన్యాలతో మాట్లాడాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ అధికారులను కోరారు.

సమావేశంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, సాంఘిక సంక్షేమ శాఖ సెక్రెటరీ బుద్ధ ప్రకాశ్, సాంఘీక సంక్షేమ శాఖ కమిషనర్ క్షితిజ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ముంగిట కాంగ్రెస్‌కు బిగ్ షాక్

- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేత అలీ మస్కతి
- తెలుగుమహిళ రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు షకీలారెడ్డి చేరిక
- బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తామన్న షకీలారెడ్డి
- కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించిన కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 14,(అక్షర గళం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీకి పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అలీ మస్కతి, టీడీపీ సీనియర్ మహిళా నాయకురాలు షకీలా గులాబీ కండువా కప్పుకుని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని బీఆర్ఎస్ పార్టీలోకి కేటీఆర్ ఆహ్వానించారు. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీకి తీవ్ర నష్టం కలిగించే అవకాశం ఉంది.

అలీ మస్కతి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ఒక సెక్యులర్ పార్టీ అని, అందుకే కేటీఆర్ ఆధ్వర్యంలో తాను పార్టీలో చేరినట్లు తెలిపారు. "ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ కాదు. కేసీఆర్ పాలనలో ముస్లిం మైనారిటీల కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు ఏమీ చేయలేదు. కేసీఆర్ నిజమైన సెక్యులర్ నాయకుడు, ఆయన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు" అని మస్కతి కాంగ్రెస్ పార్టీ వైఖరిపై విమర్శలు గుప్పించారు.

పార్టీలో చేరిన సందర్భంగా షకీలా రెడ్డి మాట్లాడుతూ, తాను టీడీపీ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. "మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ ఆధ్వర్యంలో



పనిచేయడానికి నేను బీఆర్ఎస్‌లో చేరడం జరిగింది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న పుడు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి తప్ప, ఇప్పుడు అధికారంలో ఉన్నవారు కొత్తగా చేసిందేమీ లేదు. ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. కేటీఆర్ ఆధ్వర్యంలో కేసీఆర్ పాలన మళ్లీ రాష్ట్రంలో తీసుకురావడం కోసం మేము కృషి చేస్తాం." అని ఆమె ఉద్ఘాటించారు.

రాబోయే జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం తాను అంకితభావంతో పనిచేస్తానని, ఆ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ కచ్చితంగా గెలుస్తుందని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు.

యువ నాయకులు రోహిత్ శర్మ కూడా కేటీఆర్ నాయకత్వాన్ని మెచ్చి బీఆర్ఎస్‌లో చేరారు. "నేను కేటీఆర్ కి వీరాభిమానిని. యువతకు ఆదర్శంగా నిలిచే కేటీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి ఇవాళ పార్టీలో చేరాను" అని రోహిత్ శర్మ పేర్కొన్నారు. నాయకుల చేరికతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, వారి సేవలు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతాయని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# పీఎం ధన్ ధాన్య కృషి యోజన
# రైతుల జీవితాల్లో చారిత్రాత్మక మార్పు

- కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనం
- రైతులకు చెల్లింపులు నిలిచిపోయాయి
- ఎంఎస్పీ రేటుకు అనుగుణంగా కొనుగోలు చేయాలి
- రైతులకు ఎంఎస్పీ రేటు, బోనస్, భరోసా ఇవ్వాలి
- భారతీయ జనతా కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య

హైదరాబాద్: వానాకాలం సీజన్ ముగిసింది. రాష్ట్రంలో పుష్కలంగా వరిధాన్యం దిగుబడి వచ్చింది. ప్రభుత్వ అంచనా ప్రకారం దాదాపు 48 లక్షల మెట్రిక్ టన్నుల వరిధాన్యం ఉత్పత్తి అయినప్పటికీ, ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం. రైతులపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తోంది.

ఇప్పటికే అకాల వర్షాలతో అనేక ప్రాంతాల్లో ఉమ్మడి నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో వరిధాన్యం తడిసి రైతులు భారీ నష్టాలు చవిచూస్తున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక ఆలస్యం చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం 80 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తామని, దానికి కావాల్సిన నిధులు సిద్ధంగా ఉన్నాయని ప్రకటించినా, ఆ నిధులను ఇతర అవసరాలకు మళ్లించడం వల్ల రైతులకు చెల్లింపులు నిలిచిపోయాయి. దీంతో రైతులు మరింత కష్టాల్లో పడుతున్నారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరిస్తూ, వెంటనే యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని ఎంఎస్పీ రేటుకు అనుగుణంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తోంది.

అలాగే రైస్ మిల్లర్లను కూడా రైతులను మోసం చేయకుండా, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ఎంఎస్పీ రేటుకే కొనుగోలు చేయాలని హెచ్చరిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడే యుద్ధప్రాతిపదికన కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, రైతులు పండించిన ప్రతి ధాన్యాన్ని కేంద్రం నిర్ణయించిన ఎంఎస్‌పీ రేటుకు అనుగుణంగా కొనుగోలు చేయాలి.

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ బీఆర్ఎస్ పాలనలో కొనసాగిన అవినీతి వ్యవస్థనే కొనసాగిస్తోంది. రైస్ మిల్లర్లు, కొంతమంది అధికారులతో కుమ్మక్కై రైతులకు నష్టం కలిగించే విధంగా కొనుగోలు ప్రక్రియ జరుగుతోంది. ఈ అవినీతి వ్యవస్థను రద్దు చేసి, పారదర్శక పద్ధతుల్లో పంట కొనుగోలు జరగేలా తక్షణ




చర్యలు తీసుకోవాలి.

సన్నరకం ధాన్యానికి రూ.500 బోనస్ చొప్పున ఇస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు చెప్పినా ఇప్పటివరకు ఒక్క రూపాయిని కూడా ఇవ్వలేదు. "రైతు భరోసా" పేరుతో ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదు. వానకాలం పంటలో వేలాది మంది రైతులు ఆ సాయం లేక నష్టపోయారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను అర్హులైన ప్రతి రైతు ఖాతాలో జమ చేయాలి.

రైతు హక్కుల కోసం మాట్లాడిన బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికం. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను రాజకీయ పనిముట్లలాగా వాడుకుంటోంది. దీనిని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోంది. ఇదే సమయంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన "పీఎం ధన్ ధాన్య కృషి యోజన" రైతుల జీవితాల్లో చారిత్రాత్మక మార్పు తీసుకురాబోతుంది.

నారాయణపేట, గద్వాల, నాగర్‌కర్నూల్, జనగాం జిల్లాలు ఈ యోజనలో ఎంపిక కావడం తెలంగాణకు గర్వకారణం. ఆరు సంవత్సరాలకు రూ.5760 కోట్లు ఈ జిల్లాల రైతులకు ప్రయోజనం చేకూరుస్తాయి. వ్యవసాయంతో పాటు పశు సంవర్ధక, మత్స్య, ఉద్యాన వనరుల అభివృద్ధికి దోహదం చేస్తుంది. ఇంకా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంలో విఫలం.., కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో నిర్లక్ష్యం, రైతుల పట్ల నిర్లిప్తత – ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే.

రైతులకు సరైన ఎంఎస్పీ రేటు, బోనస్, భరోసా ఇవ్వాలి, అవినీతి రహిత వ్యవస్థను ఏర్పాటు చేయాలని బీజేపీ డిమాండ్ చేస్తున్నది. దేశ అభివృద్ధి రైతు అభివృద్ధిలోనే ఉందన్న దృఢ నమ్మకంతో మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. తెలంగాణ రైతులు కూడా కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధిపొంది, ఆత్మనిర్భర దిశగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాం.



# పేదల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

## - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, అక్టోబర్ 14 (అక్షర గళం): పేదల ఆరోగ్యం కోసం దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీతో పాటు సీఎం రిలీఫ్ ఫండ్ ఏర్పాటు చేశారని, ఈ ప్రభుత్వం కూడా పేదల ఆరోగ్యం కోసం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామానికి చెందిన నాయిని బుచ్చయ్య కు సీఎం సహాయనిధి నుండి మంజూరైన 44 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూతను అందిస్తుందన్నారు. అనారోగ్యాలకు గురైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ తో ఉపశమనం కలుగుతుందన్నారు. సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో గానో తోడ్పాటునందిస్తుందని గోలీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ చల్లా సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాయిని నరేందర్, అడ్వకేట్ కానం గణేష్, నాయిని శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ కొత్త రామారావును పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,అక్టోబర్ 14,(అక్షర గళం): ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న మాజీ కార్పొరేటర్ ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత కొత్త రామారావు ను మంగళవారం కమలానగర్ లోని వారి నివాసానికి వెళ్లి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావును పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.వైద్యుల సూచనలు పాటిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ధైర్యంగా ఉండాలని త్వరగా కోలుకుంటారని మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు కు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమార స్వామి,ఎస్.ఏ.రహీం,లచ్చిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,పాషా భాయ్, శ్రీనివాస్ నగర్ కాలనీ అధ్యక్షుడు నాగు, ఉపాధ్యక్షుడు గోబేరు రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతపై కేసు

## - ఆమె కూతురు మాగంటి అక్షరపై కేసు నమోదు

హైదరాబాద్: మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎంసీసీ)ను ఉల్లంఘించి ప్రార్థన స్థలాల వద్ద అనుమతులు తీసుకోకుండా ఎన్నికల ప్రచారం చేశారని కేసు నమోదు అయింది. యూసుఫ్ గూడ డివిజన్ వెంకటగిరిలో శుక్రవారం నమాజ్ చేయడానికి వెళ్తున్న వారిని, ఓటు



వేయడానికి ప్రభావితం చేస్తున్నారని వారిపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మాగంటి సునీతను A1గా, మాగంటి అక్షరను A2గా చేరుస్తూ.. యూసుఫ్ గూడ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్‌తో పాటు మరో నలుగురిపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.

# తుమ్మల అసలు మనిషేనా?

- ఆడబిడ్డను మంత్రులు తుమ్మల, పొన్నం అవమానించారు
- కమ్మ సామాజికవర్గంవాళ్ళు ఓట్లు వేస్తే తుమ్మల మంత్రి అయ్యారు
- ఈ ఇద్దరు మంత్రులు చనిపోతే మీ భార్యలు ఏడవరా?
- మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ తాతా మధు



హైదరాబాద్: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసలు మనిషేనా? తుమ్మలకు అసలు మానవత్వం ఉందా? ప్రజల నుంచి వచ్చిన స్పందనతో మాగంటి సునీత కన్నీళ్లు పెట్టారు. కమ్మ సామాజికవర్గం వాళ్ళు ఓట్లు వేస్తే అదే సామాజికవర్గం నుంచి తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయ్యారు. అదే సామాజికవర్గం ఎమ్మెల్యే చనిపోతే ఉప ఎన్నిక వచ్చింది. మాగంటి సునీత బిడ్డలు, కొడుకు ప్రచారం చేస్తే యాక్షన్ ఎట్లా అవు తుంది? తుమ్మల నాగేశ్వరరావు వెంటనే మాగంటి సునీతకు క్షమాపణ చెప్పాలి. పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పాలి. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేలుచనిపోతే ఉప ఎన్నికలు వచ్చాయి. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతుంటే పక్కనే మేయర్ ఉన్నారు. బిఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేయర్ స్పందించి ఉంటే బాగుండేది. రాజీవ్ గాంధీ చనిపోతే దేశ వ్యాప్తంగా రాజీవ్ గాంధీ ఫోటోలతో ప్రచారం చేయలేదా? ఆడబిడ్డను మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ అవమానించారు. మంత్రుల భాషను మహిళలు వినాలి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటమి భయంతో మంత్రులకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెన్నులో వణుకుపుడుతోంది. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ మహిళా లోకాన్ని అవమానించే విధంగా మాట్లాడారు. ఈ ఇద్దరు మంత్రులు చనిపోతే మీ భార్యలు ఏడవరా? మంత్రులు చెప్పాలి. ఇలాంటి నికృష్టమైన మంత్రులు తెలంగాణలో ఉండటం దురదృష్టకరం. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ చనిపోతే అందరూ సానుభూతి చూపారు. పొన్నం ప్రభాకర్ మేయర్ విజయ లక్ష్మి, విజయారెడ్డిని పక్కన పెట్టుకుని మాగంటి సునీతపై కామెంట్స్ చేశారు. పాలేరు ఉప ఎన్నికల్లో తుమ్మల నాగేశ్వరరావు, రాంరెడ్డి వెంకట్ రెడ్డి సతీమణి సుచరితపై గెలిచారు. ఆడ బిడ్డలు, భర్తలు చనిపోయిన వారిని అవమానించే విధంగా మంత్రులు మాట్లాడారు. తెలంగాణ మహిళా సమాజానికి తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పాలి.

# సంపాదకీయం..

## మమతా బెనర్జీ బాధ్యతారాహిత్యం

సమాజంలో రాక్షస ప్రవృత్తి పెరుగుతోంది. అత్యాచారాలు, హత్యలు, హత్యాకాండలు పెచ్చుమీరడం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా వరుస ఘటనలు తీవ్రమైనవిగా పరిగణించాలి. ప్రభుత్వాలు ఈ తరహా నేరాలపై అధ్యయనం చేయాలి. కట్టడికి కఠిన చర్యలు తీసుకోవాలి. పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఏపి, తెలంగాణ ఇలా అనేక రాష్ట్రాల్లో సభ్యసమాజం తలదించుకునేలా ఘటనలు జరుగుతున్నాయి. చివరకు చిన్నారి బాలలపైనా మూర్ఖులు లైంగికదాడులకు పాల్పడడం దారుణం. హైదరాబాద్‌లో, ఉమ్మడి వరంగల్ జిల్లాలో బాలలపై ఉపాధ్యాయులే లైంగిక దాడికి తెగించడం దుర్మార్గపు చర్య. ఇలాంటి వారిని బహిరంగం గానే ఉరితీయాలి. ఇకపోతే మళ్లీ అక్కడక్కడా పరువు హత్యలు సాగుతున్నాయి. కులాలు, మతాలు కలవక పోవడంతో ప్రేమ పెళ్లిళ్లకు అడ్డుపడుతున్నారు. ఇలా సమాజంలో భయం లేకపోవడం వల్ల, చట్టాల్లో లొసుగుల వల్ల ప్రజల్లో రాక్షసత్వం పెరిగిపోతోంది. అత్యాచారాలు సులవుగా చేసేస్తున్నారు. దొంగతనాలు, హత్యలకు కొదువే లేదు. ఇవన్నీ ఒక ఎత్తయితే బెంగాల్ సిఎం మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యల్యు బాధ్యతా రహితంగా ఉన్నాయి. అత్యాచార ఘటనపై స్పందిస్తూ..అర్ధరాత్రి ఆ అమ్మాయి ఒంటరిగా ఎందుకు బయటకు వచ్చిందని పెడసరంగా ప్రశ్నించారు. ఒక సిఎంగా ఉన్న మమత మహిళ అయినా ఇలాంటి విషయాల్లో కనీస ఇంగితం లేకుండా మాట్లాడారు. కొన్నేళ్లుగా మహిళలపై నేరాల్లో బెంగాల్, కోల్‌కతా ముందువరసలో ఉంటున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో వార్షిక నివేదికలు ఘోషిస్తున్నాయి. దుర్గాపూర్ అత్యాచార దుర్ఘటనను ఖండిస్తూ మహిళలు, విద్యార్థులు, డాక్టర్స్ సంఘాలు, ఆరోగ్య కార్యకర్తల నుంచి రెండు రోజులుగా ఆందోళనలు పెల్లుబకగా, బాధ్యత కలిగిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత స్పందన బాధితు రాలిని, కుటుంబ సభ్యులను, యావత్ మహిళాలోకాన్ని కించపరిచింది. రాత్రిపూట క్యాంపస్ నుంచి బయటికి ఎందుకు వెళ్లింది, ఆ సమయంలో ఏం పని, అని సిఎం అసహనం చెందారు. ఏ సమయంలోనైనా బయటికి వెళ్లడం ప్రాథమిక హక్కు అయినప్పటికీ స్త్రీలు రాత్రుళ్లు రోడ్లపైకి రాకూడదని విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క మహిళ ఇంటి ముందు పోలీసులను కాపలాగా పెట్టలేమంటూ మహిళా భద్రతపై చేతులెత్తేశారు.పశ్చిమ బెంగాల్



దుర్గాపూర్‌లో ఐక్యూ ప్రైవేటు మెడికల్ కాలేజీ విద్యార్థినిపై కాలేజీ క్యాంపస్ పరిసరాల్లో జరిగిన సామూహిక అత్యాచారం బెంగాల్‌లో మహిళా భద్రతా వైఫల్యాన్ని మరొకసారి బట్టబయలు చేసింది. ఒరిస్సాకు చెందిన విద్యార్థిని వైద్య విద్యనభ్యసించేందుకు ఆ కాలేజీలో చేరగా ఈ ఘోరం చోటు చేసుకుంది. శుక్రవారం రాత్రి తన స్నేహితునితో కలిసి డిన్నర్‌కు క్యాంపస్ వెలుపలికి వెళ్లగా విద్యార్థినిని మృగాళ్లు అటకాయించి చేతిలోని ఫోన్‌ను లాక్కొని దగ్గరలోని దట్టమైన చెట్లలోకి బలవంతంగా లాక్కెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టారు. విషయం బయటికి చెబితే తీవ్రమైన పర్యవసానాలు ఉంటాయని దుండగులు బాధితురాలిని భయపెట్టారు. ఫోన్‌ను తిరిగి ఇచ్చేందుకు డబ్బులు డిమాండ్ చేశారు. ప్రస్తుతం బాధితురాలు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. కాగా విద్యార్థినిని డిన్నర్‌కు బయటికి తీసుకెళ్లిన యువకుడు మధ్యలోనే పరారయ్యాడని అంటున్నారు. అందుకే అతనిపైనా అనుమానాలు కలుగుతున్నాయి. అత్యాచారంలో ఈ ఫ్రెండ్ పాత్ర తెలియాలంటే పోలీస్ దర్యాప్తు ముమ్మరంగా జరగాలి. బాధితురాలికి న్యాయం చేయాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని దుర్గాపూర్, కోల్‌కతా, బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. జాతీయ మహిళా కమిషన్ బెంగాల్‌లో మహిళలకు సరైన భద్రత కల్పించాలని మమత ప్రభుత్వాన్ని ఆదేశించింది. నిరుడు ఆగస్టులో ఆర్‌జి కర్ ఆస్పత్రిలో రాత్రిపూట వైద్య విధుల్లో ఉన్న లేడీ ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం, హత్య ఉదంతం సంచలనమైంది. ఆందోళనలతో బెంగాల్ రాష్ట్రం అట్టుడికింది. అయినా బెంగాల్లో మమతా బెనర్జీ పాలనతీరు మారలేదు. మహిళలకు రక్షణ కల్పించడం లేదు. అంటే మృగాళ్లకు భయం కలగడం లేదు. దీనికితోడు మమత చేసిన వ్యాఖ్యలు మృగాళ్లకు ఊతమిచ్చేలా ఉన్నాయి. ఏం మాట్లాడాలో కూడా తెలియని బాధ్యతారహిత నాయకులు ఉండడం సిగ్గుచేటు. ఆర్‌జికర్ ఆస్పత్రి వ్యవహారంలో అంతా మాయ జరిగింది. అసలు నిందితులను వదిలేసి ఓ అమాయకుడిని అందులో ఇరికించేశారు. ఈ ఘటనపై దేశ వ్యాప్తంగానూ నిరసనలు మిన్నంటాయి. ఈ కేసులో సివిక్ పోలీస్ వలంటీర్ సంజరు రారుకి జీవిత ఖైదు పడింది. అసలు నిందితులను వదిలేశారని నేటికీ బాధితురాలి కుటుంబం పోరాడుతూనే ఉంది. ఆర్‌జి కర్ ఘోరాన్ని మరవకముందే దుర్గాపూర్ దారుణం సంభవించింది. ఈ ఏడాది జులైలో దక్షిణ కలకత్తా లా కాలేజీ విద్యార్థినిపై అత్యాచారం జరిగింది. రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో కాలేజీ క్యాంపస్‌లలో విద్యార్థినులపై జరుగుతున్న వరుస అత్యాచారాలు విద్యా సంస్థలు, వాటి పరిసరాల్లో భద్రతా చర్యలపై డొల్ల తనాన్ని ప్రశ్నిస్తున్నాయి. పటిష్టమైన భద్రత, నిఘా, అప్రమత్తపు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయి.

బిజెపిని విమర్శిస్తున్న మమతా బెనర్జీ తన ఏలుబడిలో బెంగాల్లో వరుస ఘటనలు జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోవడం లేదు. అత్యాచారం వంటి దారుణాలు జరిగినప్పుడు ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులు బాధ్యతగా ఉండాలి. బాధజతులకు న్యాయం జరుగుతుందన్న ఆత్మవిశ్వాసం వారిలో కలిగించాలి. నిందితులను కఠినంగా శిక్షించాలాలి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కానీకుండా హెచ్చరికలు చేయాలి. మహిళలలో భయం పోగొట్టి భరోసా నింపాలి. ఇటువంటి స్పందనను ఒక మహిళా ముఖ్యమంత్రి నుంచి మహిళలు, ప్రజలు ఆశిస్తారు. కానీ మమత అందుకు విరుద్ధంగా ప్రవర్తించడం తగనిపని.

## 30 శ్రీవారికి పుష్పయాగం

శ్రీవారి ఆలయంలో అక్టోబర్ 30న గురువారం పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరగనుంది. అక్టోబర్ 29న బుధవారం రాత్రి 8 నుండి 9 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు. పుష్పయాగం రోజున ఆలయంలో



రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబర్ 29న అంకురార్పణ కారణంగా సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. అక్టోబర్ 30 పుష్పయాగం రోజున తిరుప్పావడ సేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవ సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన సేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు.

### నవంబర్ 17వ తేదీ నుంచి అమ్మవారికి కార్తీక బ్రహ్మోత్సవాలు

తిరుచానూరులో కొలువు తీరిన శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 17వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది. ఈ బ్రహ్మోత్సవాలు నవంబర్ 25వ తేదీతో ముగుస్తాయని తెలిపింది. అందుకు సంబంధించిన ఏర్పాట్లు జరుగుతున్నాయని వివరించింది. ఈ సందర్భంగా అమ్మవారి వాహన సేవలను ఏ రోజున ఏమిటనే విషయాన్ని ఈ సందర్భంగా వివరించింది. ఈ మేరకు టీటీడీ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది.

# కల్తీ మద్యప్రవాహం ఆగేనా?

తెలంగాణలో అక్రమమార్గంలో రవాణా అవుతున్న కల్తీ మద్యాన్ని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ సత్ఫలితాలు సాధించేనా... తెలంగాణ ఖజానాకు ఆదాయం తెచ్చిపెట్టే రెవెన్యూ వనరుల్లో అబ్కారి శాఖ చెప్పుకోదగ్గ రెవెన్యూ సమకూర్చుతూ పెద్దన్న జీఎస్‌టి రెవెన్యూకు తోడుగా ఉందనే చెప్పుకోవచ్చు. గత పది సంవత్సరాలుగా ఎక్సైజ్ ఆదాయం 400 శాతం పెరిగిందని సాక్షాత్తు ఆ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. రెవెన్యూ అంచనాల ప్రకారం ఎక్సైజ్ ఆదాయం 2025- 26 సంవత్సరానికి గాను రూ. 54,193 కోట్లుగా నిర్ధారించి ఆ దిశగా ప్రభుత్వం, ఆ శాఖ యంత్రాంగం వడివడిగా అడుగులు వేస్తోంది. అయితే అనుకున్నట్లుగా కాకుండ ఆగస్టు 2025 నాటికి మొత్తం అనుకున్న టార్గెట్‌కు 28.09 శాతం మాత్రమే సాధించినట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. ఎక్సైజ్ చట్టం 1968 ప్రొహిబిషన్ చట్టం 1995 ప్రకారం ప్రభుత్వం రెవెన్యూ కంటే ప్రజల్లో మద్యం వల్ల కలిగే దుష్ప్రభావాలపై, నాటుసారా వల్ల కలిగే ఆరోగ్య సమస్యపై, వాటి ప్రభావం నుంచి తాగుడుకు బానిసైనవారికి డిఆడిక్షన్ సెంటర్లపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించేందుకు సమీక్ష సమావేశంలో అబ్కారి మంత్రి తెలిపారు. అబ్కారి భవన్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని, ఎట్టి పరిస్థితుల్లోను కల్తీ మద్యం గ్రామాల్లో ప్రవేశించకుండ కట్టుదిట్టం చేయాలని సూచించారు.

ఎక్సైజ్ కమిషనర్ చేకూరి హరికిరణ్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజివీ, ఇతర ఉన్నతాధికారులతో రివ్యూ చేస్తూ అసలు మద్యాన్ని మరిపించేలా ఊడలా పాకుతున్న కల్తీ మద్యం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉక్కుపాదంతో అణచివేయాలని గట్టిగ కోరారు. ఇదే కాకుండా ఎక్సైజ్ డ్యూటీ చెల్లించని ఎన్‌డిపిఎల్ మద్యం రాష్ట్ర సరిహద్దు జిల్లాల నుంచి విచ్చలవిడిగా పారుతుండడం తెలంగాణ ఖజానాను కలవరపరుస్తోంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తూ, అవసరమైతే అబ్కారి ఉద్యోగులకు రివాల్వర్‌లూ అందచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఖాళీ మద్యం సీసాల్లో ఖరీదైనా బ్రాండ్లుగా మరిపిస్తూ, నకిలీ మద్యాన్ని అంటగట్టే ముఠాలు బార్లకు, మద్యం దుకాణాలకు, బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నాయి. ఆదిలాబాద్, నిజామాబాద్ ముఠాలు హైదరాబాద్‌లో స్థావరాలు ఏర్పాటు చేసుకొని, ఇతర రాష్ట్రాల మద్యంతోపాటు కల్తీ మద్యాన్ని కూడా సరఫరా చేస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా దోచుకుంటున్నాయి. నకిలీ మద్యం ముఠాల ఆగడాలను కట్టడి చేయడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గణనీయంగా కృషి



చేస్తోందని చెప్పవచ్చు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి, సింథటిక్ డ్రగ్స్ సరఫరాను కట్టడి చేయడంతోపాటు వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది.

నల్లబెల్లం తయారీ, అమ్మకంపై నిషేధించాలని, పట్టుకున్న నల్లబెల్లాన్ని సేంద్రియా ఎరువుల కోసం రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం ముదావహం. అంతేకాకుండా నిషేధిత డ్రగ్స్ తయారీపై గట్టి నిఘా ఉంచి నాచారం, చర్లపల్లి వంటి పారిశ్రామికవాడల్లోనూ ఎప్పటికప్పుడు కనిపెట్టి ఉండాలని, అధికారులను అప్రమత్తంగా ఉంచాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలనుంచి ముఖ్యంగా కర్ణాటక, మహారాష్ట్రనుంచి రెక్టిఫయిడ్ స్పిరిట్‌ను అక్రమ రవాణా కాకుండా నియంత్రించాలని, నిఘా విభాగం పటిష్టం చేయాలని నిశ్చయించింది. అంతే కాకుండా ఎన్‌డిపిఎల్ మద్యం అక్రమంగా గోవా, హర్యానా, గుర్గాన్, కోల్ కత్తా, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఇక్కడికి తరలించకుండా చెక్ పోస్టులను పటిష్టపరిచారు. స్టేట్ టాస్క్‌ఫోర్స్, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ స్పెషల్ డ్రైవ్ ద్వారా ఎన్‌డిపిఎల్‌ను కంట్రోల్ చేస్తున్నాయి. కానీ ఆదిలాబాద్ జిల్లాలో ప్రముఖంగా వడ్డెర బస్తీ, సుందరయ్య నగర్, ఖురషీద్ నగర్‌లో దేశిదారు అక్రమంగా తరలించే వారిని అబ్కారి అధికారులు అరెస్ట్ చేస్తున్నా ఆగడాలు ఆగడం లేదు.

మహారాష్ట్ర నుంచి వచ్చే దేశిదారు పలు రుచుల్లో లభిస్తుం డటంతో స్థానికులు అలవాటుపడి బానిసలుగా మారి దానికే అలవాటుపడ్డారు. ఈ దేశిదారు రాష్ట్ర ఆదాయానికి గణనీయంగా గండికొడు తుంది. ఇటీవలి దసరా ఉత్సవాలను ఆసరా చేసుకుని దేశిదారు అక్రమంగా తెలంగాణ జిల్లాల్లోకి ప్రవహిస్తున్నా అబ్కారి అధికారులు అడ్డుకట్ట వేయలేక పోతున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న తూ తూ మంత్రంగా విధులు కొనసాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులోని పెంగంగా పరీవాహక ప్రాంతాల గ్రామాల నుంచి దేశిదారు ఏరులై పారుతున్నది. ముఖ్యంగా భీంపూర్ మండలం లోని కరంజి, జైనథ్ మండలంలోని ఆనందపూర్, పెండల్వడ, కౌటా, పిప్పల్‌వాడ, సాంగిడి గ్రామాల వారు పెంగంగా నుంచి దేశిదారును అక్రమంగా తరలిస్తున్నారు. రాత్రివేళ నది దాటిస్తూ ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవహించి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న దేశిదారును అబ్కారి అధికారులు అప్రమత్తంగా ఉండి అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆరెంజ్, మ్యాంగో, సోంఫ్ ఫ్లేవర్లతో లభించే దేశిదారుకు తెలంగాణ ప్రజలు బానిసలై ధనప్రాణాలు కోల్పోకముందే అబ్కారి అధికారులు మేల్కొవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## శ్రీసన్ ఫార్మసీ కంపెనీ లైసెన్సు రద్దు

### దగ్గు మందు మరణాలతో తమిళనాడు నిర్ణయం

శ్రీసన్ ఫార్మసీ కంపెనీ లైసెన్సును తమిళనాడు డ్రగ్స్ కంట్రోల్ శాఖ రద్దు చేసింది. కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తయారీ చేస్తున్న ఆ కంపెనీ లైసెన్సును రద్దు చేస్తున్నట్లు డ్రగ్స్ శాఖ వెల్లడించింది. కోల్డ్రిఫ్ దగ్గుమందులో ప్రాణాంతకమైన డైఇథలీన్ గ్లైకాల్ ఉన్నట్లు గుర్తించారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో 21 మంది చిన్నారుల మృతికి కారణమైన ఆ ప్రాణాంతక ఔషధం ఆ దగ్గుమందులో ఉన్నట్లు గుర్తించారు. తమిళనాడు సర్కారు 2011లో శ్రీసన్ ఫార్మసీ కంపెనీకి దగ్గుమందు తయారీకి లైసెన్సు జారీ చేసింది. 2016లో ఆ లైసెన్సుకు రెన్యూవల్ చేశారు. శ్రీసన్ కంపెనీ లైసెన్సు రద్దు చేసి, దాన్ని పూర్తిగా మూసివేసినట్లు ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇతర డ్రగ్ తయారీ కంపెనీలపై తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మరో వైపు శ్రీసన్ ఫార్మసిట్యుకల్స్‌తో పాటు కొందరు డ్రగ్ అధికారులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు చేపట్టింది. మధ్యప్రదేశ్ డ్రగ్స్ కంట్రోల్ శాఖ అక్టోబర్ ఒకటో తేదీన తమిళనాడు అధికారులకు ఆ దగ్గు మందుపై అలర్ట్ జారీ చేసింది. కోల్డ్రిఫ్‌తో పాటు అయిదు రకాల ఉత్పత్తులను చెన్నై ల్యాబ్‌లో పరిశీలించారు. దగ్గు సిరప్‌లో ప్రాణాంతకమైన డీఈజీ ఉన్నట్లు గుర్తించారు. అక్టోబర్ 9వ తేదీన మధ్యప్రదేశ్ పోలీసులు కంపెనీ ఓనర్ రంగ నాథన్‌ను అరెస్టు చేశారు. 2023లో సరైన రీతిలో తనిఖీలు నిర్వహించని ఇద్దరు తమిళనాడు డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను కూడా సస్పెండ్ చేశారు.

## మోదీ నా మంచి మిత్రుడు..

# అద్భుతంగా పనిచేస్తున్నారు

- ఈజిప్టు వేదికగా భారత ప్రధానిని పొగిడిన ట్రంప్
- ప్రధాని మోదీపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రశంసలు
- గాజా శాంతి ఒప్పందం తర్వాత ఈజిప్టులో కీలక వ్యాఖ్యలు
- ఇటీవలే ఫోన్‌లో మాట్లాడుకున్న ఇద్దరు నేతలు
- భారత్‌లో అమెరికా కొత్త రాయబారి సెర్గియో గోర్ పర్యటన
- మోదీకి ట్రంప్ సంతకంతో కూడిన ఫొటో బహుమతి



భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకెంతో మంచి స్నేహితుడని, ఆయన అద్భుతంగా పనిచేస్తున్నారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రశంసించారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధాన్ని ముగింపు పలుకుతూ కుదిరిన చారిత్రక గాజా శాంతి ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం, ఈజిప్టులోని షర్మ్ ఎల్-షేక్‌లో సోమవారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత్ ఒక గొప్ప దేశం, దానికి నా మంచి స్నేహితుడు నాయకత్వం వహిస్తున్నారు. ఆయన చాలా గొప్పగా పనిచేస్తున్నారు" అని ట్రంప్ అన్నారు.

ఇటీవల ప్రధాని మోదీ, ట్రంప్‌తో ఫోన్‌లో మాట్లాడిన కొద్ది రోజులకే ఈ ప్రశంసలు రావడం గమనార్హం. చారిత్రాత్మక గాజా శాంతి ఒప్పందం విజయవంతమైనందుకు గాను ట్రంప్‌కు మోదీ అభినందనలు తెలిపారు. ఈ విషయాన్ని గత వారం ప్రధాని మోదీ ఎక్స్ (ట్విట్టర్) ద్వారా వెల్లడించారు. తమ మధ్య జరిగిన ఫోన్ సంభాషణలో వాణిజ్య చర్చల్లో సాధించిన పురోగతి గురించి కూడా సమీక్షించినట్టు పేర్కొన్నారు. నెల రోజుల వ్యవధిలో ఇరు నేతలు ఫోన్‌లో మాట్లాడుకోవడం ఇది రెండోసారి.

ఇదే సమయంలో భారత్‌కు అమెరికా కొత్త రాయబారిగా నియమితులైన సెర్గియో గోర్ ప్రస్తుతం దేశంలో పర్యటిస్తున్నారు.

నాలుగు రోజుల పర్యటనలో భాగంగా ఆయన ఇప్పటికే ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో సమావేశమయ్యారు. శనివారం ప్రధాని మోదీతో భేటీ అయిన సందర్భంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో వైట్‌హౌస్‌లో వారిద్దరూ సమావేశమైనప్పటి ఫొటో ఫ్రేమ్‌ను గోర్ బహుమతిగా అందించారు. ఆ ఫొటోపై "మిస్టర్ ప్రైమ్ మినిస్టర్, మీరు చాలా గొప్పవారు!" అని ట్రంప్ స్వయంగా సంతకం చేసి రాశారు.

ట్రంప్, మోదీల బలమైన నాయకత్వంలో ఇరు దేశాల మధ్య రక్షణ, వాణిజ్యం, సాంకేతికత వంటి కీలక రంగాల్లో సంబంధాలు అద్భుతంగా ఉన్నాయని గోర్ ఒక ప్రకటనలో తెలిపారు. ట్రంప్ మోదీని గొప్ప వ్యక్తిగత మిత్రుడిగా భావిస్తారని ఆయన పేర్కొన్నారు. భారత్‌తో తమ సంబంధం రానున్న నెలల్లో మరింత బలపడుతుందని గోర్ 'ఎక్స్'లో పోస్ట్ చేయగా, ఆయన నియామకం ఇరు దేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్టు మోదీ బదులిచ్చారు.

# గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయిన మల్లోజుల

మావోయిస్టు పార్టీకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన పోలీసులకు లొంగిపోయారు. కొద్దిరోజుల కిందట తన సోదరుడు మల్లోజుల కోటేశ్వరరావుకు కిషన్‌జీ పేరుతో వేణుగోపాల్‌రావు ఒక లేఖ రాశారు. అందులో మావోయిస్టు పార్టీ విధానాలపై వేణుగోపాల్‌రావు కొంతకాలంగా అసంతృప్తిలో ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవోద్యమాన్ని విజయవంతంగా నడిపించడానికి బహిరంగంగా ప్రజల్లోకి వెళ్లడం మినహా మరో మార్గం లేదంటూ మావోయిస్టు పార్టీకి ఆయన రాసిన మరో లేఖ కలకలం రేపింది. దాని తర్వాత ఆయన మావోయిస్టు పార్టీని వీడారు. అనివార్య కారణాలతో పార్టీని వీడుతున్నాని.. ఇకపై పార్టీలో కొనసాగబోనని ప్రకటించారు. ఈ క్రమంలోనే 60 మందితో కలిసి గడ్చిరోలి పోలీసులకు లొంగిపోయారు. ఆయన రాసిన లేఖలో వివరాలు ఇలా ఉన్నాయి. నిన్నటి పొరపాట్లను విశ్లేషించుకోవడం ద్వారా నేడు, రేపు వాటిని నివారించడం ఎలాగో మనం నేర్చుకుంటాం. తప్పుల నుంచి గుణపాఠాలు తీసుకోవడం రోగం రాకుండా టీకా తీసుకోవడం వంటిది. విప్లవోద్యమాన్ని కూడా అదే తీరుగా నడిపించగలుగుతాం. ఇది నల్లేరు మీద బండిలా సాగే పని ఎంతమాత్రం కాదు. తీవ్రమైన అధ్యయనం, ఓపికతో, త్యాగాలతో కూడిన విప్లవాచరణ' అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ పేర్కొన్నారు. ఈ మేరకు మావోయిస్టు పార్టీకి ఆయన 22 పేజీలతో కూడిన సుదీర్ఘ లేఖను ఈ నెల 6వ తేదీన విడుదల చేశారు. మావోయిస్టు పార్టీలో తీవ్రమైన అంతర్గత సంక్షోభం ఉన్నదని, ఆయుధ పోరాటాలను తాతాలికంగా విరమించాలని ఆ లేఖలో కోరారు. దశాబ్దాల తరబడి తప్పుడు విధానాలే తీవ్రమైన నష్టాలకు కారణమని, 'సైన్యం తప్ప రహస్య పార్టీ లేదు' అని ఆయన ఖరాకండిగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాతాలికంగా సాయుధ పోరాటాన్ని విరమించి, ప్రజల మధ్యకు బహిరంగంగా వెళ్లాలని ఆయన క్యాడర్‌ను కోరారు.

పార్టీకి తీవ్ర నష్టాన్ని కలిగించిన మౌలికమైన తప్పిదాలను సరిదిద్దుకోవడానికి సైన్యంతో ఉంటే సాధ్యం కాదని వేణుగోపాల్ స్పష్టం చేశారు. 'విప్లవపార్టీ లేకుండా విప్లవమే లేదు' అనే లెనిన్ సూత్రాన్ని విస్మరించడం వల్ల, మావోయిస్టులకు సైన్యం తప్ప రహస్య పార్టీ లేని స్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రస్తుతమున్న ఏసీ, డీవీసీ వంటి పార్టీ కమిటీలన్నీ పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) వెంట, సైనిక దుస్తులలో సాయుధులుగా ఉండటం బహిరంగ రహస్యమేనని అన్నారు. వీటిని శత్రువుకు అబేధ్యమైన రహస్య పార్టీ నిర్మాణాలుగా పరిగణించలేమని, ఇదే బలహీనత శత్రువుకు పార్టీని నిర్మూలించేందుకు పూర్తి అవకాశాన్ని ఇచ్చిందని పేరొన్నారు. 2007లో జరిగిన పార్టీ కాంగ్రెస్‌లో దండకారణ్యం, బీహార్-జార్ఖండ్‌లలో బేస్ ఏరియాలను నిర్మించే కేంద్ర కర్తవ్యాన్ని





చేపట్టడం రెండో వ్యూహాత్మక తప్పిదమని వేణుగోపాల్ విమర్శించారు. పార్టీ బలాన్ని అతిగా అంచనా వేసి, శత్రువు బలాన్ని తకువ చేసి చూశామన్నారు. 2011 నుండే కిందిస్థాయి కామ్రేడ్స్ ఈ తప్పును సరిదిద్దుకోవాలని కోరినప్పటికీ, సీసీ పట్టించుకోలేదని అన్నారు. ఒక దశాబ్దం పాటు నష్టపోయామని తెలిపారు.

ఇప్పటికైనా అమరుల రక్తతర్పణం నుండి గుణపాఠాలను తీసుకుందామని పేర్కొన్నారు. రహస్య, చట్టబద్ధ పోరాటాల మధ్య సమన్వయాన్ని కొనసాగించడంలో సెంట్రల్ కమిటీ పూర్తిగా విఫలమైందని ఇది మూడో తప్పిదమని వేణుగోపాల్ అభిప్రాయపడ్డారు.

2006 నూతన అటవీ చట్టం ప్రకారం ప్రభుత్వం ఇచ్చే భూమి పట్టాలను 'బేస్ ఏరియాలు నిర్మిస్తున్నామనే ధీమాతో' వ్యతిరేకించాం. దండకారణ్యంలోని రైతులకు మన జనతన సరార్‌లే పట్టాలిస్తాయని చెప్పాం, కానీ ఆ పట్టాలకు వ్యవస్థలో గుర్తింపు లేదనే ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను విస్మరించామని తెలిపారు. ప్రజలు తమ జీవితావసరాల కోసం అనివార్యమైన ఆధార్ కార్డులు తెచ్చుకోవడాన్ని కూడా పార్టీ వ్యతిరేకించడం, ప్రజలు దొంగచాటుగా ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లి వాటిని పొందాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేరొన్నారు. 'ఇప్పుడు మనకు సానుకూల మార్పు కావాలి. ఉద్యమాన్ని కాపాడుకోవడం, క్యాడర్‌ను రక్షించుకోవడం


కావాలి. అనవసర త్యాగాలకు అంతం పలుకుదాం. నూతన పద్ధతులలో పురోగమిద్దాం. అంతిమ విజయం ప్రజలదే' అంటూ మల్లోజుల తన లేఖను ముగించారు. తాను కేంద్ర కమిటీలో 28 ఏండ్లు, పొలిట్ బ్యూరోలో 18 ఏండ్లు సభ్యుడిగా ఉన్నట్టు మల్లోజుల తెలిపారు. ప్రస్తుతం ఉద్యమం ఎదురొంటున్న వైఫల్యాలకు, భారీ నష్టాలకు నైతిక బాధ్యత వహిస్తూ, యావత్ పార్టీ క్యాడర్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇంతటి నష్టాలకు దారితీసిన నాయకత్వంలో కొనసాగడానికి అనర్హుడిని అని ప్రకటించారు. గతంలో దివంగత ప్రధానకార్యదర్శి కామ్రేడ్ బసవరాజు (నంబాల కేశవరావు) కూడా ప్రభుత్వంతో శాంతి చర్చల పక్రియను ప్రారంభించారని, ఏప్రిల్ 2025 నాటికి ఈ నిర్ణయం అనివార్యమని భావించారని గుర్తు చేశారు.



# మద్యం కొద్దిగా.. ఇబ్బంది లేదా?


**సమస్య:** మా స్నేహితుడికి మద్యం అలవాటుంది. మానెయ్యమంటే వినటం లేదు. కొద్దిగా తాగితే ఏమీ కాదని కొట్టిపారేస్తుంటాడు. మద్యం తాగిన తర్వాత భోజనం చేస్తే ఏమీ కాదని.. తినకపోతేనే జబ్బులు వస్తాయని వాదిస్తున్నాడు. ఇది నిజమేనా?

**సలహా:** మద్యంపై ఎన్నో అపోహలున్నాయి. మీ స్నేహితుడి వాదనలూ అలాంటివే. మద్యం కొద్దిగా తాగితే ఏమీ కాదనుకోవటం.. మద్యం తాగిన తర్వాత భోజనం చేస్తే ఎలాంటి హానీ ఉండదనుకోవటం పూర్తిగా అపోహ. భోజనం చేయటం వల్ల తాత్కాలికంగా జీర్ణాశయంలో మంట, చికాకు వంటి ఇబ్బందులు కనబడకపోవచ్చేమో గానీ తిని తాగినా, తాగి తిన్నా మద్యం మూలంగా తలెత్తే అనర్థాలను తప్పించుకోలేం. మద్యం ఎంత తీసుకుంటారనేదాన్ని బట్టి దాని దుష్ప్రభావాలు, అనర్థాల తీవ్రత పెరుగుతుంది. అందువల్ల వీలైనంతవరకు మద్యానికి దూరంగా ఉండటమే ఉత్తమం. ఒకవేళ మరీ తప్పదనుకుంటే మితం పాటించటం మంచిది. మన కాలేయం కొంతవరకే ఆల్కహాల్‌ను విడగొట్టగలదు. నిర్ణీత మద్యం మోతాదు (ఒక పెగ్గు) కొలమానం ఒకో దేశంలో ఒకోలా ఉంటుంది. మనదేశంలో సుమారు 60 మిల్లీలీటర్లను ఒక పెగ్గుగా భావిస్తుంటారు. కానీ వైద్యపరంగా ఒక పెగ్గు అంటే 25 మిల్లీలీటర్లే. మంచి ఆరోగ్యంతో ఉన్నా కూడా మన కాలేయం వారంలో గరిష్ఠంగా ఇలాంటి 21 పెగ్గుల కన్నా ఎక్కువ.. అంటే 525 మిల్లీలీటర్ల కన్నా ఎక్కువ (మహిళల్లోనైతే 350 ఎం.ఎల్.) మద్యాన్ని విడగొట్టలేదు. దీన్ని విడగొట్టే క్రమంలో రకరకాల విషతుల్యాలు పుట్టుకొస్తాయి కూడా. ఇవి కాలేయాన్ని బాగా దెబ్బతీస్తాయి. కాలేయానికి కొవ్వు పట్టటం, కాలేయవాపు (హెపటైటిస్) వంటి సమస్యలు మొదలవుతాయి. క్రమంగా కాలేయం గట్టిపడిపోయి తాళ్లుతాళ్లుగా (సిరోసిస్) అయిపోతుంది. కాలేయ క్యాన్సర్ కూడా రావొచ్చు. మద్యం మూలంగా జీర్ణాశయంలో ఆమ్లం స్థాయులు పెరిగిపోతాయి. దీంతో ఆకలి తగ్గిపోతుంది. జీర్ణాశయంలో, పేగుల్లో అల్సర్లు, క్యాన్సర్లు తలెత్తొచ్చు. అతిగా మద్యం తాగితేనే ఇలాంటి అనర్థాలు తలెత్తుతాయని అనుకోవటానికీ లేదు. ఎందుకంటే మద్యం కొద్దిగా తాగినా క్లోమగ్రంథి (పాంక్రియాస్) విపరీతంగా ప్రభావితమవుతుంది. ఇది పాంక్రియాస్ వాపునకు దారితీయొచ్చు. కాలేయం గట్టిపడటం, పాంక్రియాస్ వాపులతో కిడ్నీ జబ్బులూ తలెత్తొచ్చు. అతిగా మద్యం తాగేవారిలో మెదడు కుంచించుకుపోతున్నట్టూ అధ్యయనాలు పేర్కొంటున్నాయి. మద్యంతో పాటు చాలామంది కొవ్వులు, నూనెలతో కూడిన రకరకాల పదార్థాలు కూడా తింటుంటారు. అసలే మద్యంలో కేలరీలు దండిగా ఉంటాయి. ఇలాంటి పదార్థాలతో కేలరీలు మరింత పెరుగుతాయి. ఇవి అధిక బరువు, ఊబకాయానికి దారితీస్తాయి. వీటితో మధుమేహం, అధిక రక్తపోటు ముప్పులూ పెరుగుతాయి. ఇక మధుమేహం, అధిక రక్తపోటుతో గుండెజబ్బులు, పక్షవాతం వంటి తీవ్ర సమస్యలూ దాడి చేస్తాయి. నాడులు కూడా దెబ్బతింటాయి. కాబట్టి మద్యం జోలికి వెళ్లకపోవటం మంచిదని గుర్తించాలి. మన తెలుగు రాష్ట్రాల్లో ఒకో వ్యక్తి ఏటా సగటున 30 లీటర్లకు పైగా మద్యాన్ని తాగుతున్నారని అంచనా. ఇది జాతీయ సగటు (6 లీటర్లు) కన్నా 5 రెట్లు ఎక్కువ కావటం గమనార్హం. ఈ నేపథ్యంలో అపోహలను తొలగించుకొని.. మద్యానికి దూరంగా ఉండటం ఎంతైనా అవసరమని అంతా తెలుసుకోవాలి.



# ఆకుపచ్చ హుషారు!

రోజూ ఉత్సాహంగా, హుషారుగా ఉండాలని అనుకుంటున్నారా? అయితే ఇంటి పరిసరాల్లో చెట్లు, మొక్కలు, గడ్డి వంటివి పెంచుకొని చూడండి. ఇలాంటి పచ్చదనం కనులకు విందు చేయటమే కాదు.. మనసునూ ఆహ్లాదంతో నింపుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇటీవల ఫిలడెల్ఫియా పరిశోధకులు కొన్ని ఖాళీ ప్రాంతాల్లో చెట్లు, మొక్కలు, గడ్డి పెంచి ఫలితాలను బేరీజు వేశారు. ఆ ఖాళీ ప్రాంతాల చుట్టుపక్కల నివసించేవారిలో మొక్కలు నాటటానికి ముందూ తర్వాతా కుంగుబాటు తీరుతెన్నులను పరిశీలించారు. మొక్కలు పెంచిన తర్వాత కుంగుబాటు లక్షణాలు 41.5% తగ్గటం గమనార్హం. మానసిక ఆరోగ్యం బాగా లేదని చెప్పేవారి సంఖ్య కూడా 62.8% వరకు తగ్గుముఖం పట్టటం విశేషం.



# జ్ఞాపక కలశం!

**జ్ఞాపకమే ఆధారం. మన కథ జ్ఞాపకంతోనే ఆరంభం. మనం పలికే ప్రతి మాట.. వేసే అడుగు.. చేసే పని.. అన్నింటికీ జ్ఞాపకమే ఆలంబన. ప్రతీ అనుభవం జ్ఞాపకంగా మెదడు పొరల్లో స్థిరపడి.. అవసరమైనప్పుడు బయటకు తొంగిచూస్తూ మనల్ని నిరంతరం నడిపిస్తుంది. అందుకే మనిషి మనుగడకు, అభివృద్ధికి కీలకమైన జ్ఞాపకశక్తి మీద వైద్య పరిశోధనారంగం చాలాకాలంగా దృష్టి సారించింది. అసలు జ్ఞాపకమంటే ఏంటి? అదెలా ఏర్పడుతుంది? దీన్ని కోల్పోకుండా కాపాడుకోవటమెలా? అనే వాటిపై విస్తృతంగా అధ్యయనాలు చేసింది, చేస్తోంది. అయినా ఈ మర్మ కలశం గుట్టు ఇంకా అంతు చిక్కటం లేదు. లోతుకు వెళ్తున్నకొద్దీ ఎన్నెన్నో కొత్త రహస్యాలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. శాస్త్రవేత్తలకే కాదు, సామాన్యులకూ జ్ఞాపకశక్తి రహస్యాల మీద ఆసక్తి ఎక్కువే. నిద్రలో జ్ఞాపకాలు ఏమవుతాయి? మతిమరుపు ఎందుకు పలకరిస్తుంది? మొబైల్ ఫోన్లు మతిమరుపునకు కారణమవుతున్నాయా? ఇలాంటి ప్రశ్నలతో కూడిన ఆసక్తికరమైన కథనం ఈవారం మీకోసం.**

### తాళం వేశానా లేదా?

ఇంటికి తాళం వేస్తాం. గట్టిగా లాగి చూస్తాం. అయినా సరే నాలుగడుగులు వేయగానే 'తాళం వేశానా లేదా? వేస్తే పడిందా లేదా?' అన్న సందేహం వస్తుంది. గ్యాస్ కట్టేసి పక్కగదిలోకి అడుగెడతాం. వెంటనే 'గ్యాస్ కట్టేశానా? లేదా?' అనే ప్రశ్న పుట్టుకొస్తుంది. అప్పుడే.. ఐదారు సెకండ్ల క్రితం చేసిన పనులే అయినా ఎందుకు గుర్తుండవు? కొందరు దీన్ని మతిమరుపు సమస్యకు సంకేతమేమోనని భయపడుతుంటారు. నిజానికి రోజూ తరచుగా చేసే పనులను, అలవాటైన పనులను మన శరీరం ఎలాంటి ఆలోచనల అవసరం లేకుండా యథాలాపంగానే చేసేస్తుంటుంది. ఇలాంటి పనులను ప్రత్యేకించి గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముండదు కాబట్టి మెదడు కూడా పెద్దగా పట్టించుకోదు. వాటి తాలూకు అనుభవాలను నిక్షిప్తం చేసుకోవటానికి ప్రయత్నించదు. అందుకే మనకు ఆయా పనులు అంతగా గుర్తుండవు. తరచూ చేసే పనులను మెదడు పట్టించుకోకపోవటమూ మన మంచికే. వీటి స్థానాన్ని మరింత ముఖ్యమైన జ్ఞాపకాలను పదిల పరచుకోవటానికి మెదడు వాడుకుంటుంది. అయితే రోజువారీగా చేసేవే అయినా ముఖ్యమైన పనులు గుర్తుండకపోవటం శ్రుతి మించితే మాత్రం ఇబ్బందులు తప్పవు.

### నేనెందుకు పూస గుచ్చినట్టు వివరించలేను?

చాలా ఏళ్ల క్రితం జరిగిన సంఘటనలనైనా కొందరు పూస గుచ్చినట్టుగా గలగలమని వివరిస్తుంటారు. కొందరికి నెల క్రితం వెళ్లిన హోటల్లో ఏం చేశారో చెప్పటమే కష్టమైపోతుంది. మనకు ఎదురైన అనుభవాలను, ఘటనలను ఎంతవరకు గుర్తుంచుకుంటామన్నది రకరకాల అంశాల మీద ఆధారపడి ఉంటుంది. సవివరణాత్మక జ్ఞాపకశక్తి (ఆటోబయోగ్రఫికల్ మెమరీ) గలవారు వ్యక్తిగత అనుభవాలను, తాము కలిసిన వ్యక్తులను, తిరిగిన ప్రాంతాలను, అక్కడి విశేషాలను సమగ్రంగా చాలాకాలం పాటు గుర్తుంచుకోగలుగుతారు. ఆయా అనుభవాలను దృశ్యాలతో జోడించి చూస్తుండటమే దీనికి ప్రధాన కారణం. తాము ఎక్కడ, ఎలా ప్రవర్తిస్తున్నామన్న చైతన్యం ఉండటమూ ఇందుకు దోహదం చేస్తుంది. కొందరిలో ఈ సవివరణాత్మక జ్ఞాపకశక్తి అంతగా ఉండదు. అందువల్ల ఎప్పుడు, ఎక్కడికి వెళ్లామో అనేవి బాగానే గుర్తుంటాయి గానీ అక్కడ ఏం జరిగింది? పరిసరాల వివరాలేంటి? అనేవి మాత్రం సరిగా వివరించటం సాధ్యం కాదు.

### ఒత్తిడితో జ్ఞాపకశక్తి తగ్గటం నిజమేనా?

ఏదైనా గుర్తుకురానప్పుడు కళ్లు మూసుకొని కాసేపు ఆలోచించటం తెలిసిందే. చాలాసార్లు ఆయా విషయాలు గుర్తుకొస్తుంటాయి కూడా. దీనికి కారణం లేకపోలేదు. జ్ఞానేంద్రియాల్లో కళ్లు చాలా కీలకమైనవి. కొత్త సమాచారం మెదడుకు చేరటానికి చూపు ఎంతగానో తోడ్పడుతుంది. మనం దేని గురించైనా ఆలోచిస్తున్నప్పుడు ఎదురుగా కనబడే దృశ్యాలు దృష్టి మళ్లిస్తాయి. అదే కళ్లు మూసుకున్నప్పుడు ఏకాగ్రతతో ఆలోచించటం సాధ్యమవుతుంది. దీంతో ఆయా విషయాలు గుర్తుకొస్తాయి. ముఖ్యంగా దృశ్యాలతో ముడిపడిన వివరాలు బాగా గుర్తుకొస్తాయి. అయితే ఇది ఆయా వ్యక్తులను బట్టి మారుతుండొచ్చు. కొందరికి అసలేమీ గుర్తురాకపోవచ్చు కూడా.

### నిద్రలో జ్ఞాపకాలు ఏమవుతాయి?

జ్ఞాపకానికీ నిద్రకూ అవినాభావ సంబంధముంది. కొత్తగా ఎదురైన సంఘటనలు జ్ఞాపకాలుగా స్థిరపడేది నిద్రపోతున్నప్పుడే. వాటిని దీర్ఘకాలం గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముందా? ఒకవేళ అలా గుర్తుపెట్టుకోవాల్సి వస్తే మెదడులో ఎక్కడ దాచుకోవాలన్నదీ నిద్రలోనే నిర్ణయమైపోతుంది. అప్పటికే ఏర్పడిన జ్ఞాపకాల అనుసంధానాలతో కొత్త జ్ఞాపకాలు జతకూడేది కూడా నిద్రలోనే. ఈ తతంగం నిర్విరామంగా రాత్రంతా కొనసాగుతూనే ఉంటుంది. అయితే ఏయే జ్ఞాపకాలను దాచుకోవాలి? వేటిని వదిలేయాలి? అనేది 'నిద్రపోతున్న మెదడు'కు ఎలా తెలుసన్నది మాత్రం అంతుచిక్కని ప్రశ్న. సాధారణంగా తాజా జ్ఞాపకాలు హిప్పోక్యాంపస్‌లో, దీర్ఘకాల జ్ఞాపకాలు కార్టెక్స్‌లో నిక్షిప్తమవుతుంటాయి. మనం నిద్రపోతున్నప్పుడు వీటి మధ్య అనుసంధానాలు ఉత్తేజితమవుతాయి. అనవసర జ్ఞాపకాలను వదిలించుకొని.. వాటి స్థానంలో తాజా జ్ఞాపకాల సమాచారం నిక్షిప్తం కావటానికి ఇది వీలు కల్పిస్తుండొచ్చని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. రోజూ ఎన్నో పనులు చేస్తుంటాం. ఎన్నో సంఘటనలను ఎదుర్కొంటాం. అన్నింటినీ తిరిగి గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఉండకపోవచ్చు. వీటి మధ్య తేడాను కూడా మెదడు నిద్రలోనే తేల్చుకుంటుంది. మర్నాడు అవసరపడుతుండొచ్చని అనుకున్న సమాచారాన్ని దీర్ఘకాల జ్ఞాపకాలను నిల్వ చేసుకునే చోటులో పెడుతుంది. భావోద్వేగాలతో ముడిపడిన.. ముఖ్యంగా ప్రతికూల భావోద్వేగాల సమాచారాన్ని గుర్తుపెట్టుకోవటానికి మెదడు చాలా ప్రాధాన్యమిస్తుంది. ఇది పరిణామక్రమంలో భాగంగానే మనిషికి అబ్బింది. ఎందుకంటే చేసిన తప్పులను గుర్తుపెట్టుకుంటే మళ్లీ అలాంటివి జరగకుండా చూసుకుంటాం కదా. అందుకే వాటిపై ఎక్కువ దృష్టి సారిస్తుంది. భావోద్వేగాలతో ముడిపడిన జ్ఞాపకాలు నిద్రలో మారిపోతుంటాయి కూడా. భావోద్వేగాల నుంచి జ్ఞాపకాలను వేరుచేసి.. కేవలం ఆ సమాచారాన్ని మాత్రమే పదిలపరచుకుంటుందన్నమాట. ఇది మానసిక ఆరోగ్యానికి చాలా కీలకం. నిద్ర సరిగా పట్టకపోతే సానుకూల జ్ఞాపకాలపై ప్రతికూల జ్ఞాపకాలు పైచేయి సాధిస్తాయి. దీంతో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కొరవడుతుంది.

### మహా జ్ఞాపకశక్తి సాధ్యమా?

ఎలాంటి ప్రయత్నం చేయకుండానే అన్ని విషయాలూ గుర్తుండిపోతే? చదవటం తేలికవుతుంది. ఎలాంటి పరీక్షనైనా ఇట్టే రాసేయొచ్చు. తాళాలు ఎక్కడ పెట్టామో మరచిపోయే అవకాశమే లేదు. అల్జీమర్స్, డిమెన్షియా వంటి మతిమరుపు సమస్యల ఊసే ఉండదు. మరి ఇలాంటి మహా జ్ఞాపకశక్తి సాధ్యమేనా? శాస్త్రవేత్తలు ఈ దిశగానూ పరిశోధనలు ఆరంభించారు. సాంకేతిక పరిజ్ఞానం సాయంతో జ్ఞాపకశక్తిని పెంపొందించటమే కాదు.. మెదడులోని కొన్ని భాగాలను అనుకరించే పరికరాల రూపకల్పనకు నడుం బిగించారు. పార్కిన్సన్స్, మూర్ఛ వంటి సమస్యల చికిత్సల్లో ఇప్పటికే ఉపయోగిస్తున్న డీప్ బ్రెయిన్ స్టిమ్యులేటర్ వంటి పరికరాలను జ్ఞాపకశక్తిని ఇనుమడింప జేయటానికీ వాడుకోవచ్చని భావిస్తున్నారు. మెదడులో జ్ఞాపకశక్తికి మూలమైన హిప్పోక్యాంపస్ వంటి భాగాల్లో ఎలక్ట్రోడ్‌లను అమర్చటం ద్వారా స్వల్పకాలిక జ్ఞాపకాలు పుంజుకునేలా చేసే అవకాశం లేకపోలేదు. దీంతో అల్జీమర్స్ బాధితుల్లో హిప్పోక్యాంపస్ క్షీణించటం తగ్గుతున్నట్టూ కొన్ని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. జ్ఞాపకాలు ఏర్పడే సమయంలో మెదడులో తలెత్తే విద్యుత్ చర్యలను కృత్రిమంగా సృష్టించేలా చేయటం మీదా పరిశోధకులు కన్నేశారు. మూర్ఛ కారణంగా మతిమరుపు సమస్యల బారినపడ్డ కొందరిలో ఈ పద్ధతి మంచి ఫలితం కనబరుస్తున్నట్టు తేలింది కూడా. నిజానికి ఇలాంటి జ్ఞాపక కృత్రిమ పరికరాల ఉద్దేశం మతిమరుపు సమస్యలకు చికిత్స చేయటమే అయినా మున్ముందు వీటిని రోజువారీ అవసరాలకు ఉపయోగించుకున్నా ఆశ్చర్యపోనవసరం లేదు.

### శిశుదశ విషయాలు గుర్తుండవేం?

శిశువులు నిరంతరం నేర్చుకుంటూనే ఉంటారు. అయితే రెండేళ్ల లోపు జరిగిన సంగతులు గుర్తుండేది చాలా కొద్దిమందికే. దీనికి కారణం శిశువుల్లో దీర్ఘకాల జ్ఞాపకాలకు నిలయమైన భాగాలు పూర్తిగా ఎదకపోవటమే. అందువల్ల జ్ఞాపకాలు ఏర్పడినా ఎక్కువకాలం ఉండవు. ఆర్నెల్ల వయసు పిల్లలు ఆయా పనుల కోసం జ్ఞాపకాలను వాడుకుంటారు గానీ అవి 3 వారాల వరకే గుర్తుంటాయి. మెదడు ఎదుగుతున్నకొద్దీ నాడీ యంత్రాంగం కూడా సామర్థ్యం సంతరించుకుంటూ వస్తుంది. ఏడేళ్ల వయసు వచ్చేసరికి జ్ఞాపకాలు స్థిరపడటం మొదలవుతుంది. చిత్రంగా ఆ తర్వాత హఠాత్తుగా ఇది తగ్గిపోతుంది. అందుకే ఏడేళ్ల వయసులో పిల్లలు అంతకు ముందు విషయాలను బాగానే గుర్తుతెచ్చుకుంటారు. కానీ ఏడాది తర్వాత.. అంటే ఎనిమిదేళ్లు నిండినపుడు పాత సంగతుల గురించి అడిగితే కాస్త తడబడతారు. దీన్నే 'బాల మరుపు' అంటారు. అప్పటివరకూ అంతగా వినియోగించుకోని అనుసంధానాలను పక్కకుపెట్టి మిగిలిన వాటిని బలోపేతం చేసుకోవటానికి మెదడు ప్రయత్నిస్తుండటమే దీనికి మూలం. కాస్త పెద్దపిల్లలు కొన్ని విషయాలను వల్లె వేస్తుండొచ్చు గానీ అవన్నీ వివరణాత్మకంగా ఉంటాయి. కొన్ని సమాజాల్లో పిల్లలకు చిన్నప్పుడు వాళ్లు చేసిన పనులను తరచుగా చెబుతుంటారు. ఇలాంటివారిలో చిన్ననాటి విషయాలు బాగానే గుర్తుండే అవకాశముంది.


### జ్ఞాపకశక్తికి మెరుగు ఇలా..

* వ్యాయామం చేయండి: ఏదైనా నేర్చుకున్నాక వ్యాయామం చేయటం మంచిది. దీంతో నేర్చుకున్నది మనసులో బాగా నాటుకుపోతుంది. చదివిన వెంటనే కాకుండా కొద్ది గంటల తర్వాత శరీరానికి పని చెబితే మరింత ప్రయోజనం కనబడుతుంది.

# గుండెకూ కుంగుబాటు!

గుండెకూ కుంగుబాటు!కుంగుబాటు (డిప్రెషన్) మానసికంగానే కాదు, శారీరకంగానూ తీవ్రంగా దెబ్బతీస్తుంది. ముఖ్యంగా గుండె మీద తీవ్ర ప్రభావం చూపుతుంది. కుంగుబాటు బాధితులకు గుండె లయ తప్పే (ఏట్రియల్ ఫిబ్రిలేషన్) ముప్పు పెరుగుతున్నట్టు తాజాగా బయటపడింది. కుంగుబాటు, కుంగుబాటు తగ్గటానికి వేసుకునే మందులకూ ఏట్రియల్ ఫిబ్రిలేషన్ ముప్పునకూ గల సంబంధంపై ఆర్హస్ విశ్వవిద్యాలయ పరిశోధకులు ఇటీవల నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. అరుదుగానే అయినా కుంగుబాటు మందులు గుండె లయ తప్పే సమస్యకు కారణమవుతుంటాయి. అందువల్ల వీటితో ఏట్రియల్ ఫిబ్రిలేషన్ ముప్పు పెరగొచ్చని చాలాకాలంగా అనుమానిస్తున్నారు. అయితే కుంగుబాటు మందులకూ ఏట్రియల్ ఫిబ్రిలేషన్‌కూ ఎలాంటి సంబంధం కనబడకపోవటం గమనార్హం. అంటే కుంగుబాటు సమస్య నేరుగానే గుండె లయ తప్పటానికి దోహదం చేస్తుందన్నమాట. గుండె లయ సమస్యల్లో (అరిత్మియా) తరచుగా కనబడేది ఏట్రియల్ ఫిబ్రిలేషనే. దీని బారినపడ్డవారిలో గుండె దడ, శ్వాస ఆడకపోవటం, అలసట, ఛాతీనొప్పి, తల తిప్పు వంటి లక్షణాలు కనబడతాయి. గుండె కొట్టుకునే క్రమం దెబ్బతినటం వల్ల పక్షవాతం ముప్పు పెరుగుతుంది. పక్షవాతం బాధితుల్లో సుమారు 2030% మంది ఏట్రియల్ ఫిబ్రిలేషన్ బాధితులే కావటం గమనార్హం. కాబట్టి కుంగుబాటును తేలికగా తీసుకోవటానికి వీల్లేదని నిపుణులు సూచిస్తున్నారు. సమస్యను వీలైనంత త్వరగా గుర్తించటం.. అవసరమైతే మందులు వేసుకోవటం తప్పనిసరి. వీటితో పాటు ఆహారంలోనూ కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం ఎంతో మంచిది.

* గింజపప్పులు, అవకాడో, ఆలివ్ నూనె, చేపలు వంటి వాటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులుంటాయి. ఇవి కుంగుబాటుతో పోరాడటంలో కీలకంగా పనిచేస్తాయి.
* ఫోలేట్ మోతాదులు తగ్గితే కుంగుబాటు లక్షణాలు పొడసూపటం, కుంగుబాటు మందులు ప్రభావం తగ్గే అవకాశముంది. కాబట్టి ఫోలేట్ దండిగా ఉండే పాలకూర వంటి ఆకుకూరలు తరచుగా తీసుకోవాలి.
* మెదడు ప్రశాంతంగా ఉండటానికి పాలు, అరటిపండు తోడ్పడతాయి. కాబట్టి వీటితో చేసిన మిల్క్‌షేక్‌లు అప్పుడప్పుడు తీసుకోవటం మంచిది. అరటిపండులో సంతోషాన్ని కలిగించే ట్రిప్టోఫాన్ అనే హార్మోన్ కూడా ఉంటుంది. ఇది మూడ్ మెరుగుపడటానికీ దోహదం చేస్తుంది.



# మెనోపాజ్ బాధలకు 'సహజ' పరిష్కారం!

మహిళలు నెలసరి నిలిచిపోయే దశకు (మెనోపాజ్) చేరుకుంటున్నకొద్దీ ఈస్ట్రోజెన్ స్థాయులు తగ్గుతూ వస్తుంటాయి. దీంతో నిద్ర సరిగా పట్టకపోవటం, ఆందోళన, కుంగుబాటు, జననాంగాలు పొడిబారటం, ఎముకల నొప్పులు, ఒళ్లంతా వేడి ఆవిర్లు రావటం, రాత్రిపూట ఉక్కపోయటం, నెమ్మదిగా బరువు పెరగటం వంటి సమస్యలు మొదలవుతుంటాయి. కొందరికి చిరాకు, స్పష్టంగా ఆలోచించలేకపోవటం వంటి ఇబ్బందులూ తలెత్తొచ్చు. కొందరు వేడి ఆవిర్లు, ఉక్కపోతతో చాలా తీవ్రంగా సతమతమవుతూ ఉంటారు కూడా. ఇలాంటివాళ్లు పడకగది చల్లగా ఉంచుకోవటం, తేలికైన కాటన్ దుస్తులు ధరించటం మంచిది. అలాగే మసాలా పదార్థాలు.. కెఫీన్‌తో కూడిన కాఫీలు, చాక్లెట్లు మానెయ్యాలి. పొగ, మద్యం అలవాటుంటే వాటికి దూరంగా ఉండటం మేలు. క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా చేయటం ఉత్తమం. ఇవి మానసిక చిరాకు వంటివి తగ్గటానికి, మానసిక ప్రశాంతత చేకూరటానికి తోడ్పడతాయి. సోయా పదార్థాల్లోని ఐసోఫ్లేవనాయిడ్లు హార్మోన్ స్థాయులు నియంత్రణలో ఉండటానికి తోడ్పడతాయి. ఇవి కొంత వరకు ఈస్ట్రోజెన్ మాదిరిగా పనిచేస్తాయి. అవిసె గింజల్లోని లిగ్నిన్లు కూడా హార్మోన్ జీవక్రియలను ప్రభావితం చేస్తాయి. అలాగే కాబూలీ శనగలు, పాలకూర, బాదం పప్పు వంటివీ మెనోపాజ్ లక్షణాలు తగ్గుముఖం పట్టటానికి దోహదం చేస్తాయి. వీటికి తోడుగా యాంటీఆక్సిడెంట్లతో కూడిన తాజా పండ్లు, కూరగాయలు తీసుకుంటే మరింత మెరుగైన ఫలితం కనబడుతుంది.





# అన్ని ఉద్యోగాలు వేరు.. నటన వేరు



## టూమచ్ వ్యాఖ్యలపై కాజోల్ క్లారిటీ

ఇటీవల సెల్రబిటీ టాక్ షో 'టూ మచ్'లో బాలీవుడ్ నటి కాజోల్ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. నటీనటులు ఒత్తిడికి గురవుతారని తెలుపుతూ కార్పొరేట్ ఉద్యోగస్థులతో పోల్చారు. ఈ అంశం తీవ్ర చర్చకు దారితీసింది. తాజాగా ఆమె తన వ్యాఖ్యలపై క్లారిటీ ఇచ్చారు. ప్రతి వృత్తిని తాను గౌరవిస్తానని తెలిపారు. అన్ని ఉద్యోగాలు వేరు, నటన వేరు. షూటింగ్ సమయంలో నటీనటులు ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. మేం 'ది ట్రయిల్' రెండో సీజన్ కోసం ఒక ప్రాంతానికి వెళ్లాం. 40 రోజులు విరామం లేకుండా చిత్రీకరించాం. ఆ రోజుల్లో మేం ఎప్పుడూ అందుబాటులో ఉండాలి. అలాగే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. సరిగ్గా తినాలి. ఎప్పుడూ ఒకే లుక్‌లో ఉండాలి. అలా ఉండడం చాలా ఒత్తిడిగా ఉంటుంది. ఇది మిగతా ఉద్యోగులకు ఉండదు. ఆ ఉద్దేశంతోనే నేను పోలిక చెప్పాను. ఆఫీసులలో ఉన్నట్లు నటీనటులకు బ్రేక్ టైం ఉండదు. 9 నుంచి 5 వరకూ ఉద్యోగం చేసేవారు మధ్యలో టీ బ్రేక్ తీసుకోవచ్చు. లేదంటే కొంత సమయం విశ్రాంతి తీసుకోవచ్చు. యాక్టర్స్ అలా చేయలేరు. షూటింగ్ లో విరామ సమయంలో కూడా అందరి కళ్లు నటీనటుల పైనే ఉంటాయి. నవ్వినా, కదులుతున్నా, కూర్చున్నా.. ఏం చేసినా ప్రతిక్షణం పరిశీలిస్తూనే ఉంటారు' అని కాజోల్ తెలిపారు.








# సినిమాల్లో విఎఫ్ఎక్స్ కీలక భూమిక

ఈ మధ్య అనేక సినిమాలు ఆలస్యం కావడం..దానికి విఎఫ్ఎక్స్ కోసం ఆలస్యం అయ్యిందని దర్శకులు చెప్పడం చూస్తున్నాం. సినిమాల్లో ఇప్పుడు విఎఫ్ఎక్స్ కీలకంగా మారింది. సినిమాలలెవల్ పెంచేది అవే.

టాలీవుడ్ సినిమాల లెవెల్ తారాస్థాయికి చేరడంలో వీటి పాత్ర ఎందో ఉందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. సినిమా మేకింగ్ లో కొత్త టెక్నాలజీస్ ముఖ్య పాత్ర వహిస్తున్నాయి. ముఖ్యంగా పాన్ ఇండియా మూవీలలో 'గ్రాఫిక్స్' ప్రేక్షకుల కోసం భారీ విజువల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ మధ్య సినిమాలను గమనిస్తే.. భారీ చిత్రాలు చెప్పిన టైంలో ప్రేక్షకులు ముందుకు రావడం కష్టం అవుతుంది. భారీ విజువల్ ఎఫెక్ట్స్ తో రూపొందుతున్న పాన్-ఇండియా సినిమాల రీసెంట్ రిలీజ్‌లు గ్రాఫిక్స్ ఆలస్యాల కారణంగా వాయిదా పడడం సాధారణంగా మారింది.ప్రస్తుతం సినిమాలలో విజువల్ ఎఫెక్ట్స్ కీ రోల్ ప్లే చేస్తూ.. ఇండియన్ సినిమాను గ్లోబల్ రేంజ్‌కి తీసుకెళ్తున్నాయి. ముఖ్యంగా పీరియాడిక్, హిస్టారికల్ సినిమాల్లో గ్రాఫిక్స్ మరింత కీలకంగా మారుతోంది. మేకర్స్ ఈ క్రాఫ్ట్‌పై ఎక్కువ టైం కేటాయిస్తూ భారీగా ఖర్చులు పెట్టుతున్నారు. అయితే కొంతమంది మేకర్స్ ఈ పరిస్థితిని తక్కువ బడ్జెట్‌లో బెస్ట్ క్వాలిటీ అవుట్‌పుట్ ఇవ్వడం ద్వారా ప్రేక్షకులను ఆశ్చర్య పరుస్తున్నారు. 'మిరాయి' వంటి సక్సెస్ స్టోరీస్ టాలీవుడ్‌కు కొత్త దిశను చూపించాయని అనవచ్చు. ఇదివరకు 'హనుమాన్' సినిమా కూడా అంతే. ఈ నేపథ్యంలో పాత గ్రాఫిక్స్ టీమ్స్ స్థానంలో కొత్త టీమ్స్ ఎంపిక చేయడం జరుగుతోంది. ఇలా రాబోయే సినిమాల్లో గ్రాఫిక్స్ విషయంలో కొత్త ట్రెండ్ ఏర్పడుతోంది. చివరికి ఈ ఫార్ములా అన్ని సినిమాలకు వర్క్ అవుతుందా అనే సందేహం మాత్రం కొనసాగుతూనే ఉంది.



# 23న ఓటిటిలోకి ఓజి మూవీ



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన భారీ చిత్రం 'ఓజి సాహో ఫేమ్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటించగా బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ విలాన్ గా నటించాడు. డివివి దానయ్య నిర్మించిన ఈ సినిమా భారీ అంచనాల మధ్య సెప్టెంబరు 25న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయింది. ఈ సినిమా భారీ వసూళ్లు రాబడుతూ ఇంకా థియేటర్స్ లో రన్ అవుతోంది. ఇప్పటి వరకు వరల్డ్ వైడ్ గా రూ. 310 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసింది. ఇంతటి సంచనాలు సృష్టించిన ఓజి ఇప్పుడు ఓటీటీ స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను రిలిజ్ కు ముందే భారీ ధరకు కొనుగోలు చేసింది ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్. ఇప్పుడు తమ ఓటిటీలో స్ట్రీమింగ్ చేసేందుకు డేట్ ఫిక్స్ చేసింది. ఈ నెల 23నుండి నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు రానుంది ఓజి. 28 రోజుల థియేటర్ రన్ తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్ కు వస్తోంది. తెలుగు, తమిళ్, మలయాళం, కన్నడతో పాటు హిందిలోను డిజిటల్ రిలీజ్ కాబోతుంది. థియేటర్స్ లో సంచలనం సృష్టించిన ఈ సినిమా క్షిలో ఎలాంటి వ్యూస్ రాబడుతుందో చూడాలి.



# చిరుతో జత కట్టేందుకు వస్తున్న వెంకీ


టాలీవుడ్‌లో తనదైన శైలిలో కామెడీ, ఎమోషన్ మేళవించి ప్రేక్షకులను మెప్పించిన సూపర్‌హిట్ దర్శకుడు అనిల్ రావిపూడి. మెగాస్టార్ చిరంజీవితో కలిసి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ తో ఒక కమర్షియల్ కామెడీ ఎంటర్‌టైనర్‌ను తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే.

వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో రిలీజ్ చేసేందుకు రెడీ అవుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో సినిమా వస్తుందన్న వార్తతోనే ఫ్యాన్స్ ఉత్సాహంలో మునిగిపోయారు. వెంకటేష్‌తో 100 కోట్ల క్లబ్‌లో చేరిన అనిల్.. ఈసారి చిరుతో మరింత భారీ సక్సెస్ అందుకోవడం ఖాయమని మెగా అభిమానులు నమ్ముతున్నారు. ఇకపోతే ఫిలిం సర్కిల్స్‌లో ఈ సినిమా గురించి మరో సెన్సేషనల్ అప్డేట్ హల్‌చల్ చేస్తోంది. అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో హ్యాట్రిక్ హిట్లు ఇచ్చిన విక్టరీ వెంకటేష్, ఇప్పుడు చిరు సినిమాలోనూ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లు సమాచారం. ఈ వార్త చాలా రోజులుగా చర్చనీయాంశమవుతున్నా.. వెంకటేష్ షూటింగ్‌లో పాల్గొనకపోవడంతో కొంత అనుమానం నెలకొంది. అయితే ఇప్పుడు ఆ సందేహాలన్నిటికీ చెక్ పెడుతూ వెంకటేష్ అక్టోబర్ 21 నుంచి మెగాస్టార్‌తో కలిసి షూటింగ్‌లో జాయిన్ కానున్నారు. అనిల్ రావిపూడి మార్క్ ఫన్‌తో పాటు ఎమోషన్ కలబోసిన పాత్రలో వెంకటేష్ కనిపించబోతున్నారని మేకర్స్ చెబుతున్నారు. దీంతో చిరు, వెంకీ కాంబినేషన్ మళ్లీ తెరపై చూడబోతున్న అభిమానులు సూపర్ ఎక్సైటెడ్‌గా ఉన్నారు. మొత్తానికి, మన శంకర వరప్రసాద్ గారు చిత్రం టాలీవుడ్‌లో సంక్రాంతి బరిలో భారీ సంచలనాన్ని సృష్టించబోతుందనే నమ్మకం పెరుగుతోంది.

# ధమకు పోటీగా వస్తోన్న ఏక్ దీవానేకి దీవానియాత్'

మడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో ఫిఫ్త్ ఇన్ స్టాల్ మెంట్ మూవీగా వస్తున్న థమ అక్టోబర్ 21న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆయుష్మాన్ ఖురానా, రష్మిక హీరో హీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు ముంజ్య ఫేం ఆదిత్య సర్పోత్థర్ దర్శకుడు. సికిందర్ ఫ్లాప్ తర్వాత నేషనల్ క్రష్ నుండి వస్తోన్న బాలీవుడ్ ఫిల్మ్ ఇదే. ఈ సినిమా కోసం భారీగా ఖర్చుపెట్టింది మడాక్ ఫిల్మ్స్.

బాలీవుడ్ ప్రేక్షకులు ఈ ఏడాది హిస్టారికల్ డ్రామా తర్వాత కాస్తో కూస్తో ఆడియన్స్ కనెక్ట్ అయ్యారంటే అవి రొమాంటిక్ లవ్ స్టోరీలకే. సైయారాకు బ్లాక్ బస్టర్ హిట్టిచ్చిన బీ టౌన్ ఆడియన్స్. గతంలో ఫ్లాపైన రొమాంటిక్ స్టోరీ 'సనమ్ తేరీ కసమ్'ను ఈ ఏడాది రీ రిలీజ్ చేస్తే సూపర్ హిట్ చేశారు. ఈ సినిమా ఇచ్చిన స్ఫూర్తితో హర్షవర్ధన్ రాణెళి మరో సారి రొమాంటిక్ డ్రామా 'ఏక్ దీవానేకి దీవానియాత్' తో థమకు పోటీగా అక్టోబర్ 21నే దిగబోతున్నాడు. థమతో హిట్ కొట్టాలని గట్టింగా కోరుకుంతుంది రష్మీక. అందుకోసం అందాలు కూడా ఆరబోసింది. మరి నార్త్ ఆడియన్స్ ఈ దీవాళికి ఎవరి ఖాతాలో హిట్టూస్తారే చూడాలి.



# మిత్రమండలి కుటుంబ కథా చిత్రం



ఈసారి దీపావళి పండగ సంబరాల్ని తొందరగా థియేటర్లలోకి తీసుకొస్తున్నామని, అందరూ కుటుంబంతో కలిసి మా సినిమా చూస్తూ ఆనందంగా సమయాన్ని గడపొచ్చన్నారు ప్రియదర్శి. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రం 'మిత్రమండలి'. నిహారిక.ఎన్.ఎమ్ కథానాయిక. రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రధారులు. విజయేందర్ దర్శకత్వం వహించారు. కల్యాణ్ మంతెన, భాను ప్రతాప, విజయేందర్ రెడ్డి తీగల నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 16న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో విడుదలకు ముందస్తు వేడుకని నిర్వహించారు. కథానాయకుడు శ్రీవిష్ణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రియదర్శి మాట్లాడుతూ ఈ సినిమా నచ్చకపోతే, తదుపరి వచ్చే నా సినిమా చూడకండి. నాకు నాని అన్న నేర్పించిన మాట ఇది. సినిమాని ఎలా ప్రేమించాలో నేర్పించిన అన్న ఆయన. సినిమాపై నాకున్న నిబద్ధతతో, ప్రేక్షకులపై నాకున్న ప్రేమతో చెబుతున్న మాట ఇది. వచ్చే నా సినిమా ఏదైనా సరే, ఇది నచ్చకపోతే మాత్రం చూడకండి. సినిమాని చూసుకున్నాక నాకు కలిగిన నమ్మకంతోనే ఈ మాట చెబుతున్నా అన్నారు. చిత్ర సమర్పకులు బన్నీ వాస్ మాట్లాడుతూ స్వచ్ఛమైన కుటుంబ వినోదం ఉన్న సినిమా ఇది. పిల్లలతో కలిసి సినిమా చూస్తూ హాయిగా ఆస్వాదించవచ్చు. దీపావళికి ముందు మేమే వస్తున్నాం. తొలి సిక్సర్ మాదే. ఆ తర్వాత వచ్చే సినిమాలూ సిక్స్‌లు కొట్టాలి.

అందరూ ఎదగాలి, పరిశ్రమ బాగుండాలి. అంతేకానీ పక్క సినిమాని తొక్కుతూ, మనం మాత్రమే ఎదగాలని ఆశపడితే ఎవ్వరేం చేయలేం. ఇక్కడ సినిమా బాగుంటే చూస్తారు. బాగోలేకపోతే ఎవ్వరిదైనా సరే, పక్కనపెడతారు. గౌరవం ఇవ్వాల్సింది ప్రేక్షకులకు. మా సినిమాపై ఎవరెన్ని ట్రోలింగ్స్ చేసినా సరే, నేను పరుగెడుతూనే ఉంటా. పరుగెత్తడంలోనే నా విజయం ఉందని నాకు తెలుసు. ఎవ్వరైనా ఆరోగ్యకరంగా పోటీపడదాం' అన్నారు.

# 20న ఓటిటిలోకి మళయాల మిరాజ్

మలయాళ సినిమా ఇండస్ట్రీలో థ్రిల్లర్ జానర్‌కు పెట్టింది పేరు జీతు జోసెఫ్. 'దృశ్యం' సిరీస్‌తో పాన్ ఇండియా లెవెల్‌లో గుర్తింపు సాధించిన ఈ దర్శకుడు ప్రస్తుతం 'దృశ్యం 3' షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. అయితే అతని దర్శకత్వంలో ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం 'మిరాజ్'. ఆసిఫ్ అలీ, అపర్ణ బాలమురళి లీడ్ రోల్స్‌లో నటించిన ఈ చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ చిత్రం ఓటీటీని లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక సోని లివ్‌లో ఈ చిత్రం అక్టోబర్ 20 నుంచి మలయాళంతో పాటు తమిళం, కన్నడ, హిందీ, తెలుగు భాషల్లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. అభిరామి (అపర్ణ బాలమురళి) తన ప్రేమికుడు కిరణ్ (హకీమ్ షాజహాన్)ను పెళ్లి చేసుకోవాలని ప్లాన్ చేస్తుంది. అయితే అభిరామికి పోలీస్ స్టేషన్ నుంచి కబురు రాగా.. సడన్‌గా పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన అభిరామికి కిరణ్ రైలు ప్రమాదంలో మరణించాడనే షాకింగ్ న్యూస్ వస్తుంది. ఇంకా ఆ షాక్ నుంచి తేరుకోకముందే.. ఓ పోలీస్ ఆఫీసర్ (సంపత్ రాజ్), రౌడీ (శరవణన్), ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్ (ఆసిఫ్ అలీ) వంటి వ్యక్తులు అభిరామిని ఓ మిస్టీరియస్ హార్డ్ డిస్క్ గురించి ప్రశ్నల వర్షం కురిపిస్తారు. అయితే ఆ హార్డ్ డిస్క్‌లో ఏముంది? కిరణ్ మరణం వెనుక రహస్యం ఏమిటి? అభిరామి ఈ డేంజర్ నుంచి ఎస్కేప్ అవుతుందా? అనేది ఈ సినిమా ఇతివృత్తం.




PUBLISHED BY G.KALPANA AND PRINTED AT YAGNA PRINTERS AND PUBLICATIONS, H.NO 18-105/4, OPP HANUMANPET, MALKAJGIRI(M)MEDCHAL- 500047, MEDCHAL MALKAJGIRI DISTRICT,TELANGANA PUBLISHED FROM H.NO02-66/254,MALLAREDDY NAGAR PHASE 1, GAJULARAMARAM, QUTHBULLAPUR, MEDCHAL-500055, DISTRICT MALKAJGIRI ,TELANGANA, EDITOR : G.DAYAKAR REDDY , RNI :TELTEL/2022/83927, PHONE NUMBER 9908293393,040- 45046154